# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

తెలుగు కళా సమితి సభ్యులకు



యువ ఉగాది శుభాకాంక్షలతో

Non-Profit
Organiziation
Bulk Rate

**Address Correction Requested**

**APRIL 1995**

# తెలుగు జ్యోతి

****************************

సంపుటి:12 ఏప్రిల్ 1995 సంచిక:4

****************************

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees 1994 & 1995**

**President**
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 423-4444
F: (201) 423-4459

**Vice President**
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

**Secretary**
Dr. Srinivasa K. Rao
76-22 265th Street
New Hyde Park, NY 11040
P & F (718) 347-9070

**Treasurer**
Mr Seshu Tatikola
(908) 238-1681

**Committees**

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. C. Siva Kumar
(908) 417-5921

Special Programs
Dr D. Srinivasa Rao
(914) 838-0840

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

**శ్రీరామచంద్రః**
**ఆశ్రితపారిజాతః**

చిత్రకారుడు:

**సురేష్‌చంద్**

## మామాట

ముందస్తుగా పాఠకులకందరికీ యువనామ సంవత్సర శుభాకాంక్షలు.

ఈ సందర్భంగా మన యావజ్జీవసభ్యులు, అట్లాంటా వాస్తవ్యులు పెమ్మరాజు వేణుగోపాలరావు ఉగాది కవిత్వం అన్న శీర్షికను ఎంతో సమర్థతతో కూర్చారు. వివిధ ఉగాది కవితలను ఇందులో పొందుపర్చారు. వారికి కృతజ్ఞతలు. ప్రతి యేడాదిలాగే శ్రీ వేమూరి వేంకటరామనాధముగారు తమ యువ స్వాగత గీతాన్ని (పేజీ 7) పంపించారు. ఆయన తమ యూరపు అనుభవాలను (పేజీలు 22,23) చదువుతూంటే నా విదేశపర్యటనలలో జరిగిన సంఘటనలు గుర్తుకు వచ్చాయి. అలాగే మన భారతదేశంలో కూడా వస్తున్న మార్పులను జాగ్రత్తగా గమనించకపోతే జీవనవిధానాలు దెబ్బతింటాయి. పెట్టుబడిదారీ విధానంలో ప్రతిపౌరుని విద్య ముఖ్యం. అన్ని విషయాలను అర్థం చేసుకునే నైపుణ్యత సంపాదించుకోగలగాలి. పొరుగింటి పుల్లకూర రుచి అని అనుభవం లేకుండా అక్కడకు వెళ్తే మనిషి బోర్లాపడగలడు. అందుకే మనవాళ్ళు జీవితవిధానానికి, దైవసంబంధ క్రియల సంబంధాలు ఏర్పరచారు. దేవుడు అనే ఒక నాయకుణ్ణి సృష్టించి ఆయన రూపొందించిన పద్ధతులలో నడువమన్నారు. దైవ ప్రేరణ అన్నారు. దైవ సంకల్పం అన్నారు. పాపభీతిని సృష్టించారు. ప్రాయశ్చిత్తం అన్నారు. ఇవన్నీ మనిషి మేధస్సు బరితెగించి పోకుండా ఒక గిరిగీసి అందులో ఉండమన్నారు. అలాగని మేధస్సును కట్టిపెట్టలేదు. బయటకువెళ్ళడానికి దారిని కూడా చూపించారు. గురువును ప్రేమించమన్నారు. అంటే మంచి చెడ్డలు చెప్పి మనిషిని ఋజుమార్గంలో పెట్టే మహాజ్ఞాని అన్నమాట. మా తాతగారన్నట్టు మనిషి – 'రంకుతనం, బొంకుతనం, దొంగతనం' – ఈ మూడింటికే బాధపడాలనేవారు. ఈ ఉగాది పర్వదినాన, 'యువ' పేరులోనే వుంది యవ్వనత్వం. అంటే నూతనత్వం. ధీరత్వం. ధాతృత్వం అనే వాటిని ఆచరణలో పెట్టేందుకు దీక్ష తీసుకుందాం. ఇక సెలవా మరి.

తమ నేస్తం .....కి.ర.

## విషయ సూచిక


1. మామాట .......... 2
2. From the President .......... 3
3. ఉత్తరాలు .......... 3
4. 20 qns. of the month....Bharati Kalasapudi .......... 5
5. యువ...పద్యకవిత..వేమూరి వేంకటరామనాధము .......... 7
6. యువా, స్వాగతం...గేయం..మాడుగుల భాస్కరశర్మ .......... 7
7. వసంతలక్ష్మి...గేయం..లక్ష్మి కొంకపాక .......... 7
8. శ్రీరామనవమి...ఉగాది...మల్లాది మంగతాయారు .......... 9
9. దాశరథీ నమోస్తుతే..మాడుగుల భాస్కరశర్మ .......... 9
10. ఉగాది కవిత్వం...కూర్పు..పెమ్మరాజు వేణుగోపాలరావు ... 11–21
11. మెఱుపులు..వ్యాసం...వేమూరి వేంకటరామనాధము ..... 22,23
12. విదేశంలో విద్యార్థులం..గేయం...రమ్య .......... 23
13. ఉగాది లక్ష్మి...గేయం..ధూపాటి శేషుకుమారాచార్యులు ..... 23
14. న్యూయార్ ఊనో...గేయం...కనకప్రసాద్ .......... 23
15. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్ .......... 25
16. శ్మశానవాటిక..జి.జాషువా..అనువాదం..పి.వి.జి. .......... 26,27
17. 21 వ సంచరీ...వ్యాసం...శ్రీనివాస్ .......... 28,29
18. నవమానవ ప్రపంచం..గేయం...దూసి ధర్మారావు .......... 29
19. కీడెంచి మేలెంచరా...కథ...శశి .......... 31–33
20. సాయంకాలం...కథ...ఫణికుమార్ డొక్కా .......... 35
21. అరుదెంచె ఆమని..గేయం..డొక్కా రామభద్రరావు .......... 35
22. Matrimonials .......... 36
23. Answers to 20 questions .......... 37
24. Application Form .......... 38


**సంగీతమూర్తిత్రయ దినోత్సవం...మే 6, 1995**

**యువ దీపావళి కార్యక్రమం....అక్టోబరు 28, 1995**


Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.

*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*


****************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.


########################################

***Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businesses and others in your area and pursuade them for donations.. Your help will very much be appreciated.***

## From the President....

April 1995:

Dear Members/Guests:

I would like to extend on behalf of all of the Board of Trustees Happy Ugadi Greetings to our members, guests and advertisers and wish you all a prosperous year.

In the February 1995 issue we published "You can't take it with you", an informative article by our Life Member, Sri Sekhar Vemparala, on the importance of estate planning and the necessity of a will. I have received a number of positive comments about this. As I stated in my previous letters, we would welcome articles on various subjects that would be beneficial to the community. There are a number of professionals in different fields amongst our members and we request you to send articles that will be informative and useful to all of the readers.

The program details for Trimurti Day being celebrated on Saturday, May 6 are being finalized and will be mailed to all the members shortly. The Deepavali function on October 28 will be our next major event. For the months of May through October we normally have no activities planned. However, the trustees are looking into having some small programs and as and when they are finalized, we will inform the membership through Telugu Jyothi.

A number of our youth members who were active in our activities and contributed to the Youth Corner in Telugu Jyothi have moved out of the area due to marriage or for further education. We request our members to encourage their children to become active in the association and help to restart the Youth Section once again.

Satyam Srikonda
President, TFAS

## ఉత్తరాలు

ఈ సారి తెలుగుజ్యోతి (మార్చి) పెళ్ళిళ్ల జ్యోతిగా కలకలలాడుతూ చక్కగా చదవటానికి ముచ్చటగా వచ్చింది. ముఖ్యంగా కార్యకర్తల పిల్లలందరూ ఒక్కుమ్మడిగా ఇండియావెళ్ళి ఎవ్వరూ వూహించని విధంగా ఒకే సమయంలో పెళ్ళిళ్ళను చేసుకుని చక్కావచ్చేయడం అంతా భగవత్సంకల్పం. వారి అదృష్టమూనూ. మా తెలుగువెలుగులు క్రొత్త దంపతులందర్కి, పాఠకులందరి తరఫునా శుభాకాంక్షలు, ఆశీస్సులూనూ – వారి తల్లిదండ్రులకు అభినందనలూను! దానితోపాటు మన వివాహాలు శాస్త్రోక్తంగా, ప్రసన్నంగా, మహోన్నతంగా జరగాలంటే తెలుగుకళాసమితి కార్యకలాపాల్లో విరివిగా పాల్గొనాలి అన్న ఛలోక్తికూడా విసిరారు. ఆమాట కొంత వరకు వాస్తవమే! కాని ఇంతకుముందు మన సభ్యులు చాలామంది ఇండియాలో ఘనంగా పెళ్ళిళ్ళుచేయించి తిరిగివచ్చారు. ఇక్కడకూడా వైభవంగా, తెలుగు సాంప్రదాయాలప్రకారం, ఘనాపాఠి పురోహితులతో, మన ట్రస్టీలసాయంతో చేసిన పెళ్ళిళ్లకు ఏమిలోటు వచ్చింది. వాటిని గురించి మన పత్రికలో పెద్దగా ఏమీ వినలేదు! కారణం. మనం వేళకు ఈ వార్తలు పత్రికాధికారులకు అందించకపోవడమేనేమో!

నాల్గు దేశాల్లోనూ, నల్గురి మన్ననలందుకుంటున్న మన తెలుగుజ్యోతి మన ఏకైక మణిముత్యం! ట్రైస్టేట్ తెలుగు పత్రిక కనుక హైదరాబాదులేఖతో పాటు, తెలుగు అమెరికన్ల విశేషాలులాంటివి ప్రవేశపెడితే బాగుంటుంది. (ముఖ్యంగా ఈ మధ్య మనం ఎదుర్కొన్న కొన్ని దుస్సంఘటనలు, మంచి–చెడులను సమంగా పంచుకునే భావంతో) ఏమంటారు??? వార్తలు పంపించండి.

— పి.ఎస్. రావు, *West Nyack, NY*

( వెనుకటికెవరో రాజుగారి పెద్దభార్య బాగుంది అంటే, వెంటనే చిన్నభార్య బాగాలేదా అనే ప్రశ్న వేశాడుట. కొన్ని వార్తలను తమాషాగా పాఠకులకందించడం పత్రిక బాధ్యతే. అలాగే అన్ని వార్తలను సమీకరించడం, ప్రచురించడం పత్రిక ఉద్దేశ్యం కూడా. కానీ, ఈ పత్రిక వృత్తిగా పెట్టుకున్నది కాదు. పంపిన వార్తలను, విశేషాలను అన్నింటినీ ప్రచురించాం. ప్రచురిస్తూనే వున్నాం. పాఠకులనందరినీ పంపించమనీ ఎన్నో సార్లు కోరాం. అంతకన్నా 'పత్రికాధికారులు' ఏం చేయగలరు??? కి.ర.)




ఉగాది శుభాకాంక్షలతో!

**Telugu Association of Greater Delaware Valley**
proudly presents

### Third North America Telugu Cultural Competitions

మూడవ ఉత్తర అమెరికా తెలుగు సాంస్కృతిక పోటీలు

This is going to be the best ever!

5 plays
15 colorful folk dances
25 melodious songs
and
tons of fun



Date: *April 29, 1995 (Saturday)*
Time: *12:00 noon - 10 PM (a 1hr. dinner break around 6PM)*
Venue: *Plymouth Whitemarsh High School, Plymouth Meeting, PA*
Admission: *By Donation (includes dinner) Family (of 4) - $20, Each additional family member - $5, Single - $10*

Make sure you will be there!

Do your friends a favor! Bring them with you!!!

Baby sitting facility will be available

Overnight accommodation will be available to out-of-town participants upon prior request

Competitors coming from New York, Washington D.C., Michigan, Ohio, New Jersey, Connecticut, Maryland, Delaware, Missouri, Virginia, West Virginia, North Carolina, and Pennsylvania.

For more info, contact Patri Prasad (215)672-4365, Rajkumar Guttha (215)699-7980, Jana Allada (215)362-9182, Srinivas Pothukuchi (215)382-9714 or S.Narayanaswamy (215)387-7787

# THE TELUGU FINE ARTS SOCIETY
in cooperation with the

## TELUGU CULTURAL CENTER
cordially invites you to celebrate

## SANGEETA MURTHY TRAYA DINOTSAVAM

(in honor of Sarvasri Thyagaraja, Syama Sastry & Muthuswamy Dikshitar)

**ON SATURDAY, MAY 6, 1995, AT 8.30 A.M.**

at Conerly Road Middle School
Conerly & Drake Roads, Somerset, NJ 08873
Public Phone: (908) 246-9392

**Directions to Conerly Rd. Middle School:** FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*

*RT 287 N. OR S. to Rt. 527 S. (Exit 6, Easton Av.) towards New Brunswick. After 5th light right into JFK Blvd before 6th light.**

RT 18 N. to George St.,Easton Av. Exit - At light left onto Franklin Blvd. - 1st light right onto Easton Ave., - 2nd light jughandle left on JFK Blvd.**

RT. 18 S. to rt. onto Franklin Blvd. - 2nd lgt. Rt. onto Easton Ave.- 2nd lgt. jughandle left to JFK Blvd.**

RT. 27 N. or S. turn into Franklin Blvd. towards Somerset Business District. At 3rd light left on Easton Av. - At 2nd light - Jughandle left onto JFK Blvd.**

** On JFK Blvd. Pass 1 light and then left onto Winston Dr. - Right onto Drake Rd. -After ¼ mile find school on the left (Driveway after Conerly Rd.)

---

PLEASE PATRONIZE OUR ADVERTISERS!


| | Page |
|---|---|
| **Business/Real Estate Services** | |
| Accu-prints | 29 |
| Pacific Contracts, Inc. | 6 |
| Burgdorff Realtors | 7 |
| **Financial Planning/Banking** | |
| American Express Financial Advisors | 39 |
| Dama Venkaiah Associates | 30 |
| Individual Asset Planning Corp | 24 |
| State Bank of India | 10 |
| Viswam Financial Services | 8 |
| **Jewelry** | |
| Coral & Jade Novelty Inc. | 37 |
| Neetha Corals | 38 |
| **Medical** | |
| Dr. Nirmala Akkapedddi | 5 |
| Lakshmi Vadapalli, M.D. | 38 |
| Tasneem, M.D. | 29 |
| **Social/Community Services** | |
| Excel Photography | 33 |
| PETER KOLLORY | 4 |
| Marriage Bureau | 33 |
| **Travel Services** | |
| India Tourists Office | 34 |
| Shanthi Travel Inc. | 40 |



**Peter Santhosh Kollory**

**Attorney at Law**

216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.

Topic for this Month: **Rain Forest** *Bharati Kalasapudi, New Hyde Park, NY*

(Every month 20 questions on various topics are being presented here. Answers could be found elsewhere in the magazine. Readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated.)

1. How much does the Raplesia flower weigh?
2. What plant is Bromolad related to?
3. Which flower petals are used to treat certain forms of cancer?
4. What tree gives of oil that is pure diesel oil?
5. In what movie does a logger team up with a bunch of fairies to save the rain forest?
6. How much space do all the rain forests on earth cover?
7. What are the three layers of the rain forest?
8. What is the temperature of rain forest?
9. What plant gives off a lovely fragrance which attacks insects to get its prey?
10. Where is the largest rain forest in North America located?
11. What is the minimum rain fall in a rain forest?
12. What is the maximum rain fall in a rain forest?
13. Where would you find the most animals; on the forest floor? On the understory? In the canopy?
14. How much time litter takes to decompose in the rain forests?
15. How much time litter takes to decompose in northern forests?
16. What is Canopy Shyness?
17. How many species of butterflies are there in Amazon?
18. What is Manioc?
19. Where are the most rain forests located?
20. Where do you find pygmies?

(Answers Page: 37)


# Dr. Nirmala Akkapeddi

## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases

- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine

- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

**PACIFIC CONTRACTS, INC.**
INTERNATIONAL TRADE & COMMUNICATIONS
434 Ridgedale Ave. #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286

Presents.......

# YOUR FINANCIAL ROAD MAP ONTO THE INFORMATION SUPER-HIGHWAY

INVESTMENT OPPORTUNITY

in

Interactive Television




For more information on:

***** Low Long Distance Rates,

***** Investment Opportunity,

Call your Business Partner:

Srinivas Polavarapu at:

201-882-9083

*BUSINESS & INVESTMENT OPPORTUNITIES IN COMMUNICATIONS
* MEDICAL COLLEGE ADMISISONS * LOW LONG DISTANCE RATES.

79¢ * per minute TO INDIA - FROM 9PM - 9AM 7 DAYS A WEEK STANDARD EASTERN TIME

PRE PAID CALLING CARD

* 6 Second Billing * No Surcharge
* 0.20 ¢/ minute within the USA
* FROM ANY PHONE TO ANY WHERE
* CALLING CONVENIENCE

| | | | |
|---|---|---|---|
| AUSTRALIA | 0.39¢ | * GERMANY | 0.39¢ |
| HONGKONG | 0.49¢ | * JAPAN | 0.49¢ |
| KOREA | 0.59¢ | * MALYASIA | 0.59¢ |
| SINGAPORE | 0.45¢ | * SWISS | 0.39¢ |
| TAIWAN | 0.49¢ | * U.K. | 0.29¢ |

ALL ABOVE RATES ARE OFFPEAK, INITIAL PURCHASE OF CARD $22.50
PLUS $260 REQUIRED TO BE ELIGIBLE FOR THESE RATES
FOR MORE INFORMATION, CALL PACIFIC CONTACTS, INC.
Tel: 201-882-9083 Fax: 201-882-4286

* Some Restrictions may apply

99¢ * per minute TO INDIA - FROM 9AM - 9PM 7 DAYS A WEEK STANDARD EASTERN TIME

## యువ

కం. యువతకు జెండావలె నీ
నవ చైత్రము ప్రథమ సంధ్య నర్తనరుచిలో
భువికరుదెంచితి వమ్మా
యువ పేరిట కాలపురుష హాయలుకునెల్లవై

కం. త్రివిధమ్మగు ప్రత్యేకత
యువ శబ్దములో స్ఫురించు, నూహాకు కించి
ద్వవరణ వ్యాకరణము చ
క్షువుతో సంధించుచో విశుద్ధోత్సుకతన్

కం. 'వయసు'న కత్కృష్టత యెం
తయొ నిర్వచనమ్ము చేయు ధాత్రీ క్షేమా
శ్రయలీలవు యువ వౌట, వి
నయ శాంతిజ్యోత్స్న చిమ్మనౌ యువజనులన్.

కం. నీ రెండక్షరములలో
నేరువుగాదాగియున్న 'నిజశక్తి'యె యా
ధారము ప్రగతికటంచు గ
భీరముగా మ్రోగుమమ్మ పృథ్వీశ్రుతిగా.

కం. నీ నామ మూలధాతువు
లో నున్నది 'కలియుట'న్న ఋజు సత్యము; మై
త్రీ నాశక దుర్బుద్ధుల
లో నాటుమ యీ నుడిన్ నిరుక్తమ్ముటులన్.

కం. క్రిందటి నీ భూగోళ
స్యందన మార్గమ్ములోన హర్షించిన వా
రెందఱొ నిష్ఫల చింతా
క్రందనలో మ్రగ్గియుంట కను మీ నాటన్.

కం. ఇది లోభగ్రస్తములౌ
హృదయమ్ముల తీరౌ, దీనికేమియు లేదో
అదలించు తెరవు; కాల
ప్రదీప్తరేఖవు రవంత భ్రమయును లేదు.

కం. క్రౌంజిపురుల చెలువమ్మును
శింజినిగా నేర్చుచున్న చిలిపి మరుని ముం
దంజల పొంగెడు నామని
రంజన నీ మృదుల చరణలాక్ష యువశ్రీ!

— వేమూరి వేంకట రామనాథం
*Piscataway, NJ*

## నవ'యువా'! సుస్వాగతం

నవయువా! సుస్వాగతం!
నీరాకతో భువి జాగృతం!

ధరణీ జన 'యువ' హృదులలో శుభ
పరమ మావన భావ మలరగ
జాతిమత భాషా విభేదపు
పాతగోడల నేలగూల్చగ
సోదరీ సోదరుల రీతిగ
ఆదరించెడి ప్రేమ గూర్చగ
రావే రావే! నవ వసంతమ!
రావే నవ యువ వత్సరమ్మా!

మద్యధారల మత్తు వీడుచు
మానవులు కల్యాణ మందగ
కీచక ప్రవృత్తి నాశన
కిరణములు ప్రసరించగా
స్వార్థపరులను సాగనంపగ
సభ్యతను బ్రతికించగా
రావే రావే! నవ వసంతమ!
రావే నవ యువ వత్సరమ్మా!

కట్నమనెడి మహా పిశాచిని
కట్టి నేల పాతి పెట్టగ
ఐక్యతా ఝంఝానిలమ్ముల
నంతటా వడి వడిగ సాగగ
శాంతి శంఖారవమ్ములతో
సఖ్య విప్లవ సుధాకరముల
కాంతి అణువణువంత సోకగ
కరుణ ఈ లోకాన నిండగ
రావే రావే! వసంతమ!
రావే నవ యువ వత్సరమ్మా!

తరతమత్వము మరచి 'క్ష్మా'లో
ఐకమత్యమ్మలరగా
తల్లి వాత్సల్యమ్ములో ధర
తనయులందరు తనరగా
అవనిలో అనురాగ లహరులు
అంబుధిన విహరించుచూ
విశ్వ సౌభాగ్యమ్ముకై విను
వీధి నూయల లూగుచూ
రావే రావే! వసంతమ!
రావే నవ యువ వత్సరమ్మా!

విశ్వమర్త్య వివేక జనిత సు
కిసలయమ్ముల మిమిసల్గని
కోయిలమ్మలు కోరి వచ్చియు
చక్కనైన చిగుళ్ళనన్నీ
చప్పరించుచు గొంతు చించుచు
కోటి కోటి స్వరాలలో శత
కోటి పాటలు పాడు వేళ
రావే రావే! నవ వసంతమ
రావే నవ యువ వత్సరమ్మా!

— మాడుగుల భాస్కరశర్మ
*Kaleswaram, AP*

## వసంతలక్ష్మి

ఉదయకాంతుల వడిలో
వదిగిన వనకుమారి
చిరుగాలికి నాట్యమాడుతూ
రంగు రంగుల పుష్పాలు
విరబూసిన లతలతో
పరిమళాలు వెదజల్లుతూ
ఊహల ఊయలలో నిదురిస్తూ
వచ్చే వసంతానికై కలలుకంటున్న
ఈ చైత్రోదయవేళ
వచ్చింది వసంతలక్ష్మి.

ఆశల పల్లకిలో
గగనమంత విహరించి
అలసిపోయిన ఱెక్కలతో
గుబురుమామిళ్ళలో వదిగి
క్రొత్తగీతాలు పాడుకుంటున్న
చిన్నికోయిలలు
ఆనందోత్సవం చేసుకుంటున్న
ఈ వసంతోదయవేళ
వచ్చింది వసంతలక్ష్మి.

వసంతానికై ఎదురుచూసి
గట్టు గట్టున వేపచెట్టు
పుష్పించిన పూలు
రామచిలుకల అల్లరికి
విలవిలమంటూ రాలిపోయి
నేలతల్లి వడిలో నిదురించిన
ఈ ఉగాదివేళ
వచ్చింది వసంతలక్ష్మి.

పల్లెపల్లెలో
ఆలయాల పందిట్లో
పురోహితుల పంచాంగపఠనం
శ్రవణించిన భక్తులు
తీపి, పులుపు, చేదు రంగరించిన
ప్రసాదాన్ని స్వీకరించే
ఈ శుభోదయవేళ
వచ్చింది వసంతలక్ష్మి.

—లక్ష్మి కొంకపాక
*Schiller Park, IL*

## పర్వాలేదమ్మా!

ఓ మతిమరపు లాయరు తన ఫ్రెండుకి అనారోగ్యమని తెలిసి పలకరించడానికి వెళ్ళాడు.

స్నేహితుని భార్య ఎదురొచ్చి "ఆయన పోయారండీ" అంది దిగులుగా.

"ఫర్వాలేదమ్మా! తిరిగొచ్చాక నేను వచ్చి వెళ్ళానని చెప్పు" అన్నాడు.


BURGDORFF
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- Business ✦ Executive
- Professional ✦ Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# శ్రీరామ నవమి

మల్లాది మంగతాయారుMadras,India

చైత్రమాసంలో – చైత్రశుద్ధ పాడ్యమి ఉగాది పండుగ. చైత్రశుద్ధ నవమి – శ్రీరామ నవమి. త్రేతాయుగంలో పునర్వసు నక్షత్ర యుక్త మైన చైత్ర శుద్ధ నవమి నాడు శ్రీ మహావిష్ణువు సూర్యవంశంలో, రఘు మహారాజు కులంలో కౌసల్యా దశరధుల నోముల పంటగా, యజ్ఞ సంభవ మూర్తిగా దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీరాముడుగా అవతరించిన మహా పర్వదినం అది. శ్రీరాముడు జన్మించినరోజే తరువాత సీతారామ కల్యాణానికి ముహూర్తం కావడం మరో విశేషం. ఉగాది నుంచి తొమ్మిది రోజులు గాని, నవమినుంచి తొమ్మిది రోజులు గాని ఉత్సవాలు చేస్తారు.

రామాలయాలన్నిటిలోను ఈ పర్వదినాన్ని శాస్త్రోక్తంగా జరుపుతారు. ఇళ్ళలో గూడా యధావిధిగా పూజచేసుకొంటారు. ఇల్లంతా కడిగి, ముగ్గులు పెట్టి, తోరణాలు కట్టి, పీఠం అలంకరించి, దాని మీద రామ పంచాయతనంపటం గాని, విగ్రహాలు గాని పెట్టి, ఆవాహనాది షోడశోపచార, అష్టోత్తర శతమాన పూజాదులుచేసి, కొబ్బరికాయ, పళ్ళు, వడపప్పు, నీరు, మజ్జిగ, కొత్త బెల్లంతో మిరియాలు, ఏలకులు పొడివేసిన పానకం చేసి, ధూప, దీప నైవేద్యాలు పెట్టి రామనవమి పూజ ముగించి కథ చెప్పుకుంటారు.

ఉత్సవదినాల్లో నిత్యమూ ప్రభాతసేవ మొదలు పవలింపుసేవ వరకూ విరామం లేని కార్యక్రమాలు అంటే వేద పఠనం... రామనామ సంకీర్తనం...అఖండ భజన...హరికథా కాలక్షేపాలు...పురాణ ప్రవచనం...ఇంకా సంగీత కచేరీలు వగైరాలెన్నో.

భద్రాద్రిలో కల్యాణోత్సవం అంగరంగవైభోగంగా జరుగుతుంది. అది కన్నులపండువే. ఇసకేస్తే రాలనంత జనం వస్తారు. గోదావరీ తీరాన... గుట్టపైన రామాలయం చూడగానే 'అదిగో భద్రాద్రీ,గౌతమి ఇదిగో చూడండీ...' అని పాడిన రామదాసు ప్రతి మనిషి మదిలోను మెదులుతాడు. ఈఉత్సవాల్లో రామాయణ పారాయణ నిత్య విధుల్లో ఒకటి. జయంతి...కల్యాణం...పట్టాభిషేకంతో ఉత్సవం పరిసమాప్త మవుతుంది.

అనాడిక సంతర్పణలు, సమారాధనలూ, పేదసాదలకు అన్న, వస్త్ర దానాలు. రాత్రి పూల రథం మీద ఆ కల్యాణ రాముని మేళతాళాలతో ఊరేగిస్తారు. దారి పొడవునా టపాకాయలు కాలుస్తారు. వీధి వీధి చివర ఆపుతారు. అంతా తోచిన దక్షిణ, నైవేద్య హారతులు సమర్పించుకుంటారు. ఈ ఉత్సవాలకి, ఊరేగింపులకీ, అన్నదానానికి అయ్యే ఖర్చంతా ఊరివారంతా ఉమ్మడిగా చందాలు వేసుకుని చేస్తారు. నేటికీ ఇది పరిపాటే.

## దాశరథీ నమోస్తుతే

సామీరీ హృదయాంతరంగ భజితం సౌమిత్రి సేవామృతమ్
భూమాతాసుత జీవనాద్రి భరితం భక్తార్తిహార ప్రియమ్
శ్రీమాన్ సూర్య సువంశ కీర్తి మకుటం సౌశీల్య సద్వర్తనమ్
భూమీశో రఘురామ నామ చరితం పుణ్యాతిపుణ్యం జనః

వందే పంకజలోచనం శరధరం వైదేహీ భర్త్రుం హరిమ్
వందే భార్గవరామ గర్వహరణం వైకుంఠ వాసప్రియం
వందే రావణ కుంభకర్ణ హరణం వాల్మీకికావ్య స్థితమ్
వందే! దాశరథీ పదారవింద యుగళం భద్రాద్రి రామప్రభుమ్

– మాడుగుల భాస్కరశర్మ
*Kaleswaram, AP*

# ఉగాది

మల్లాది మంగతాయారు, Madras, India

ఏ సంవత్సరంలోనైనా తొలి(ఆది) రోజును 'సంవత్సరాది' అంటారు...అది పండుగ దినం...దానికే 'ఉగాది', 'యుగాది' అని కూడా పేర్లు. సంవత్సరంలో మొదటిరోజు శుభంగా సంతోషంగా గడిపినట్లయితే ఆ సంవత్సరమంతా శుభప్రదంగానే ఉంటుందని జనానికి నమ్మకముంది అందుకనే ఆ రోజు ఎంతో సంబరంగా పండుగ జరుపుకోవడం పరిపాటి.

సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజే 'సంవత్సరాది'. ప్రభవాది అరవై సంవత్సరాలున్నాయి కదా. వాటిలో మొదటినెల చైత్రం. చైత్ర శుద్ధపాడ్యమినే 'ఉగాది' అంటున్నాం. ఈ పాడ్యమి అశ్విని నక్షత్రంతో కూడి వుంటుంది.

ఉగాదినాడు వేకువనే లేచి తలంటి స్నానంచేసి క్రొత్తబట్టలు కట్టుకుని 'వేపపూవు పచ్చడి' తినాలి. దాన్నే ఉగాది పచ్చడి అంటారు.

మానవజీవితం మంచిచెడుల కూడలి. వచ్చిపోయే వైషమ్యాలకు ఆవేదన చెందకుండా, ఆ మంచి చెడుల మిశ్రమాన్ని సహనంతో అనుభవించాలన్న అంతరార్థాన్ని 'ఉగాది పచ్చడి' సూచనప్రాయంగా అందిస్తోంది. ఉప్పు, పులుపు, తీపి, కారం, చేదు, వగరు అనే ఆరు రుచుల్నీ నిత్య జీవితంలో హెచ్చుతగ్గులు పాటించక అభిమానంతో చవిచూచినట్లే, మానవులంతా ఏ పొరపొచ్చాలు లేకుండా సమైక్యతాభావంతో జీవించాలని ఉగాదిపచ్చడి మనకిచ్చేసందేశం.

ఆవాళ ఇరుగుపొరుగు, హితులు, సన్నిహితులు, ఆప్తులు, ఆత్మీయులు అంతా సంతోషంగా పలకరించుకుంటారు. నూతనసంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటారు.క్రొత్తపనులు ప్రారంభిస్తారు. ఊళ్ళో పలు చోట్ల పండుగ సమావేశాలు, సమ్మేళనాలు, కవితా గోష్ఠులు, వేడుకలు జరుపుకుంటారు. పంచాంగశ్రవణానికి తప్పక హాజరవుతారు. ఆ యేడాది తమ రాశిఫలం ఎలావుందో– అంటే ఆదాయవ్యయాలు, లాభనష్టాలు, రాజపూజ్యావమానాలు వివరాలు వగైరాలు తెల్సుకునేందుకు ప్రతివారు ఉబలాటపడతారు.

******

'నిన్న పాత నేడుకొత్త.......రేపన్నది సరికొత్త
పాతకి బూజులుతీద్దాం.......కొత్తకి కుదుళ్ళు చేద్దాం.......'

'ఉగాది' – అది
'సమతకు – మమతకు నాంది
నవతకు – నవ్యతకు పునాది.'

'నూతనసంవత్సరమా!
దూతగ వచ్చితివా! పెన్నిధులు తెచ్చితివా
మాతవలె మముగావగ
దాతగ బహుమతులనీయ దయచేసితివా!'

'సకల శుభములనిచ్చి – సంపదలనిచ్చి
సకల జనులకు సంతోషగరిమ నిచ్చి
సకల విద్యలగనిని సద్యశమునూ ఇచ్చి
చల్లగా చూడుమా, మాజోతలనందుకొనుమా!

****

"ఈనెల యాభై రూపాయలిస్తాను. వచ్చే నెల వంద రూపాయలిస్తాను సరేనా?" అన్నది ఇంటావిడ.

"అలాగేం! అయితే వచ్చే నెల నుంచే పనిలోకి వస్తాను సరేనా" అన్నది పనిమనిషి.

– శ్రీకొండ, ఎర్రబోడు



Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**STATE BANK OF INDIA**
NRI SERVICES

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.
Name: ____________________
Address: ____________________
____________________
Tel: ____________ Fax: ____________
**Mail to State Bank of India office nearest you.**

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

వసంతాగమన శుభలేఖ, క్రొత్త పోకడలకి నాంది, మంచి మార్పులకి సూచి, నూతనదీక్షా కంకణధారణకి ముహూర్తం, తరగని కష్టాలను మరొకసారి మననంచేసుకునే పాతచరిత్రలో ఆఖరు పేజీ, ప్రతి ఏడూ వచ్చే పాత ఊరగాయబద్ద -- ఇలా రకరకాలుగా సంబోధించారు ఉగాదిని మన తెలుగు కవులు.

## ఉగాది కవిత్వం

పెమ్మరాజు వేణుగోపాలరావు

తెలుగు వారికి ఉగాది పండుగ దినం. రకరకాలుగా ఈ పండుగ చేసుకుంటారు. తెలుగు వారికే కాదు ప్రపంచంలో ప్రతిచోట చాలామందికి కొత్త సంవత్సరం ప్రారంభం కావటం పండుగలాంటిదే. ఏదో పాతది మనల్ని వదలేసినట్టు ఇంకాబాగుండే కొత్తదేదో మనకి వస్తున్నట్టు ఊహించుకొని సంబర పడటం అలవాటయిపోయింది తరతరాలుగా. ఈ నూతనత్వానికి చిహ్నంగా భిన్నమైన పద్ధతుల్లో ప్రతిసంఘం ఏదో ఆచారాన్ని పాటిస్తూ ఉంటుంది.

''ఆంధ్రులిద్దరు కలిసినప్పుడు తీయగా
తెలుగులో మాటాడుకొనిన తీపి ఉగాది''

అన్నారు మన అభిమాన కవి కరుణశ్రీ, వేపపూపచ్చడి, పంచాంగశ్రవణం, కొత్త అల్లుళ్ళకి కొత్తబట్టలు మన సాంప్రాదాయంలో అందరికి తెలిసిన సాంస్కృతిక సంజ్ఞలు. నాగరికత హెచ్చినా, ఆర్థికస్తోమతలు తారుమారయినా, ప్రవాసాంధ్రులయినా పదిమందిగా కలిసి ఉన్న తెలుగు వారెవరూ సంవత్సరాది మరచిపోతారనుకోను.

కవులకి కూడా ఈ ఉగాది రకరకాలుగా అనుభూతిని కలిగిస్తుంది. ఉగాది పేరు పెట్టుకొని కవితలు వ్రాయటం మనలో చాలమందికి అలవాటు. ఈ ఇరవయ్యోశతాబ్దం వచ్చాక ఉగాది కవిత్వానికి ప్రేరణ, ప్రచారం పత్రికలద్వారా మరీ ఎక్కువయింది.

పూర్వం ప్రబంధకవులు మహాకావ్యసంప్రదాయ పూర్వకంగా ఋతువర్ణనలు చేసేవారే కాని, సంవత్సరప్రారంభానికి అంత ప్రాముఖ్యత తమ రచనలలో యిచ్చినట్లు కనిపించదు. వారి వసంత ఋతు వర్ణన నేటి ఉగాది కవితలకి మార్గకామి కావచ్చును. కారణాలేమయితే, మనకి ఇప్పుడు ఉగాది కవిత్వం ఒక సాంప్రదాయం. ఉగాది మాత్రమే అనుకోవటుందేనికి, ప్రతి పండుగకి పద్యం వ్రాసి ప్రచురించుకొనే వారున్నారు. మన కవులకి 'ఉగాది' ఒక కావ్యవస్తువు గా మారింది.

మన తెలుగు రచయితలు ఉగాదిని గురించి తమ కవిత్వంలో ఎలా భావనచేశారో విచారించటానికే ఈ వ్యాసం ప్రధానోద్దేశ్యం. పాత ఉగాదుల సందర్భంలో వ్రాయబడ్డ ఈ కవితలు కొత్త ఉగాదికి కూడా పనికొస్తాయని నా అనుమానం.

### పెమ్మరాజు లక్ష్మీపతి

''ప్రకృతివిలాసము'' నుండి

ప్రబంధ ధోరణులనుండి బయటపడి తెలుగుకవిత్వం ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్న రోజులలో వసంతము నుద్దేసించి వ్రాసిన పెమ్మరాజు లక్ష్మీపతి గారి పద్యాలు కొన్ని ముందుగా రుచిచూద్దాం. ఆనాటి కవులు, సహృదయులు, సారస్వతాభిమానులు ఈయన్ని ''వసంత కవి'' అని పిలిచేవారట. ఋతువర్ణన చెయ్యని కవిలేడు. లక్ష్మీపతి వసంతానికి వ్యక్తిత్వం కల్పించి రసాత్వకమైన అనుభూతిని కలిగించాడు. తెలుగువారికి వసంతంతో ప్రారంభం కదా కొత్త సంవత్సరం.

దయసేయు మోవసంతా! వినూతనపల్ల
వారుణంబైన దేహంబు మెఱయ,
రావయ్య యో ఋతురాజ! రాజితపుష్ప
మయకిరీటద్యుతుల్ మలసియాడ,
విచ్చేయుమయ్య వేవేగ దక్షిణమంద
మారుత ప్రకటవిమాన మెక్కి,
తరలిరావోయి నిత్యానూన యౌవన
శ్రీ విశేష ప్రభాజృంభి తాంగ,
కోకిలాలాపములతోడ, గుసుమ సౌర
భములతోడను, మత్తభృంగములతోడ,

సుమ పరాగంబుతోడ విశుద్ధకాంతు
లడర జనుదెమ్ము స్వాగతం బందుకొమ్ము.

వ్రాసినవ్రాతలే తిరిగి వ్రాసియు నీవు వినూత్నవైభవో
ల్లాసము లాస్యమాడగ నిలాతలముం గయిసేయజాలె, దే
రిసరివార లిట్లు రసస్పృష్టి నొనర్ప? గ్రహించుమోయి నా
చేసిన సేవ నూతన విశేషము లేమియు లేకపోయినన్

మ్రోడులుకూడ గ్రొత్త నునుమోజులురా జిగురించె హాయిగా
పాడదొడంగె కోకిల ప్రపంచములో నివెక్రొత్తక్రొత్తలౌ
జాడలుతోచు నీనవవసంత శుభోదయవేళ నేనియున్
పాడుకొనంగలేని హతభాగ్యులెవో తలపోయ మానవుల్.

జవ్వనపుం బిసాళి కనుసైగలతో జిరునవ్వు మోవిపై
నివ్వటిలంగ క్రొత్తనెరనీటులు గోటులు చిల్కరించు, నీ
నవ్వులరాణితో బ్రణయనాటకముల్ బ్రకటింపనెంచి నా
పువ్వులరంగ డీభువనమోహను డిమ్మహికేగుదెంచుగా.

కోయిలపాటతో నెచటికో చనుచున్నది నాదుడెంద మీ
వాయుతరంగడోలికలపై బడి విశ్వము దన్ని, భావపై
హాయసవాహినీతటవిహారవిలోలత జొక్కచొక్కి యా
పోయినపోకగా నెగిరిపోయెడి హాయిగ రంగలోకముల్.

లలితకళావిలాసము లిలాతల మెల్ల నలంకరింప బు
వ్వులు వికసించె జిత్రములువోలె శకుంత సతీవితానకో
మలకలగాన మొప్ప సుకుమారసమీరుడు లాస్యమాడు, నీ
యిలపయిగాక స్వర్గమిక నెచ్చటనున్నది శూన్య శీమలోన్?

---

### **అడవి బాపిరాజు**

''శశికళ''నుండి

> తన అభిమాన కావ్యసుందరి ''శశికళ'' ని ఉగాదినాడు తలుచుకుంటూ తన ఊహలకికూడా అందని అసమాన శృంగార సహచరిగా వర్ణిస్తూ పాడుకుంటాడు. ఈ సంవత్సరం ఈయన శతసంవత్సర జయంతి .

ఉగాది

ఈ ఉగాది ప్రేమ సఖీ!
నా ఊహల కందవేమి!
కలలోనే వచ్చినావు
కలలోనే కరిగినావు
ఈ ఉగాది ప్రేమ సఖీ!
నా ఊహల కందవేమె?

ఒక కౌగిలి వదిగిస్తివి
కికురించితి వొక ముద్దును
పకపకమను నవ్వులతో
కకుబంతము కలసినావె
ఈ ఉగాది ప్రేమ సఖీ!
నా ఊహల కందవేమె?

గంధమంది కాన్కలిచ్చి
విందులిడితి విడియమిస్తి
సుందరాంగి చంద్రికలో
మందుపెట్టి మాయమైతె
ఈ ఉగాది ప్రేమ సఖీ!
నా ఊహల కందవేమె?

---

### **గుంటూరు శేషేంద్రశర్మ**

మళ్ళీ వచ్చింది కోకిల

> వసంతాన్ని తెచ్చి యిచ్చింది మనకి కోకిల అని లోకం మరిచిపోతుందేమోనని ఆవేదన పడుతూ వ్రాశాడీ కవి. వచన కవిత్వానికి రసవత్తరమైన సారంపోసి మహావృక్షంకావటానికి బాట చూపిన కవి. ఇతని రచనా చాతుర్యమేంకాదు, మాటలమూటల వెనుకన దాగే భావకుసుమాలు ఎలా పరిమళిస్తాయో ఈ రచనలో కనిపిస్తుంది.

మళ్ళీ వచ్చింది కోకిల
తోటల్లో తిరిగే శోకిల
తెచ్చింది పాథేయంగా ఒకమాట
ఈ బాటసారికి తన తియ్యటి పాట –
ఎంత అందంగా పూచాయి అడవి చెట్లు
గిరుల కురుల్లో, గోమేధికాలు కురిసినట్లు,
తెచ్చి పెంచుకోడానికి ఇల్లు లేదు
ఎదలోనే వేసి పూలు పూయించుకుంటా –
ఆ పూలమీద ఎగిరేవి సీతాకోకచిలుకలా
గాలికెగిరే రంగుకాగితాల ముక్కలా,
ఒకవేళ, కాలపు దుమారాని కెగిరిపోయే
తిరిగి రాని మెలబ్రాయపు కలలేమో –
కావలసింది వెదకడానికే బ్రతుకంతా వెచ్చించావు
వెదికింది దొరకేసరికి బ్రతుకు సగం అయిపోయింది
విధి ముళ్లదండ మెడలో వేసినా
ఎదనిండా మధువు నింపుకుని
ఎదురొస్తావు చిరునవ్వుతో

చికిలి పిట్టల ఆటలు చిగురు కొమ్మల్లో చూస్తావు
పువ్వులతో చిరునవ్వులు కలుపుతావు.
వెన్నెల పూసుకుంటావు, వేడుక చేసుకుంటావు
పుప్పొడిలో పొర్లాడి వచ్చిన తుమ్మెదలా ఉంటావెప్పుడూ –
రాళ్ళని రొట్టెలుగా మార్చాలంటావు.
కన్నీళ్ళని కలువల కొలను చెయ్యాలంటావు
నిట్టూర్పుల్ని కుసుమ కింజల్క వీచికలుగా మలచాలంటావు–
ఇలా కలలెన్నో చిగురు కొమ్మల్లో
చిలుకల్లా ఎగురుతూంటే
నడుస్తుంటావు; నడి దారిలోనే
ఆకాశపు గుండె జేవురించి
ఎప్పుడు సూర్యుడు గాయంలో కండలా
కొండల కంటుకుంటాడో
అప్పుడు చీకటి తెర వాలుతుంది.
ఈ లోకం కల విలువ, నీవు మోసే శిలువ!
కానీ దేవుడెదురైతే ఈ ఋతువులో
ఏం కావాలంటే ...
పిడికెడు వసంతాలందరికీ భిక్ష పెట్టమంటావు
నీకు మాత్రం ప్రేమించే పెదవులు చాలు నంటావు --

---

ఉగాది ఒక శుభసమయం మనకి. ప్రకృతిలో జరిగే ప్రతి మార్పుని ఆహ్లాదకరమైన నవ్యతగా గమనించి ఆనేక మంది కవులు ఈనవ్యతనే రాబోయే మంచిరోజులకి నాందిగా భావిస్తూ ఆశావాదులుగా కవితలు చెప్పారు. సుగూరు కిషన్‌రావు, బాపురెడ్డి, సీతా శరచ్చంద్ర, నాయికోటి శివప్రసాద్, అడిదం పాపారావు ఈ కోవకి చెందిన వారు

## సుగూరు కిషన్‌రావు

''చైతన్యదుందుభి'' నుండి

కాలమనే వృక్షానికి పూచిన నవసుమం ఉగాది.
ఋతుశ్రీ అధరాన విరిసిన దరహాసం ఈ ఉగాది
ప్రకృతిలో జరిగే మార్పుకు
సంకేతం ఈ ఉగాది.
అదిగో!
ఆ మామిడి కొమ్మపై
కోయిలమ్మ వసంతస్వామికి
స్వాగతగీతలు పాడుతున్నది.
శశిర ఘాతుక కృత్యాలకు
బలైపోయిన తరువులు సుమించి
మకరందభరిత సుమాలతో
ఎదురుచూస్తున్నవి.
ఈరోజు ఎటుచూసిన
మోదలహరి తరంగాలు
ప్రతిప్రాణి హృదయంలో
అనురాగ మణికాంతులు.
ఓ మనిషీ!
ప్రకృతితో పాఠంనేర్చుకో
నవతా స్థాపనకై నడుంకట్టు.
గతంలోని మంచిని గ్రహించి
వర్తమానపు విలువలు పెంచి
భావికి పూల బాటలు వేయి.
అశాంతి ప్రళయాలు సృష్టించక
విశ్వాన్ని మానవ కళ్యాణ
వేదికగా మలచుకో!

---

## బాపురెడ్డి

'ఆశల ఉగాది ' నుంచి

వచ్చె ఉగాది, వచ్చె ప్రతి
వత్సర మట్టులనే వసంతమున్
తెచ్చెను, వృక్షముల్ లతలు
నిర్మల పల్లవ పుష్ప శోభతో
ముచ్చట గొల్పె, కోకిలలు
మోహనరాగము లాలపించగా
పచ్చని మామిడుల్ కనుల
పండువుగా కుసిమించి కాచెగా!

మామిడి పూచి నట్టు మధు
మాసము హాసము చేసి నట్టు లా
రామములోని కోకిలలు
రాగము లల్లి యట్టుగా, కవి
స్వాములు ఈ ఉగాది దొర
సానికి స్వాగత గీతులల్లు టిం
కేమిటి కన్న నేను కవి
నే అయిపోయితి ఈ ఉగాదికిన్

---

## సీతాశరచ్చంద్ర

''కాంతా ధార'' నుండి

ఓ నిత్యనూతన స్నేహదీప్తీ
నిర్విచార నిర్మల కమలలోచనా!
నూతన సంవత్సర శుభాగమనమున
నీకివే నా శుభకాంక్షలు
కదంబమల్లితి స్వామి నొక్కై

అనురాగపు సూత్రము పేని
తొలి ఉషస్సున
బాలభానుని
లేత కిరణాలలో
పసిడి మొగ్గలు యేరి
సంధ్యవేళన
కెంజాయ పులుముకున్న
పడమటి మబ్బుల్లో
కెంపు కనకాంబరపు
పువ్వులేరి పాల వెన్నెల వెల్లువలో
బొండు మల్లెలు, నాగమల్లెలు
కొంగునిండా కోరి యేరి
కదంబమల్లితి స్వామి! నీకై ...
విశ్వంకన్నా విశాలమైన
ఎల్లలంటే ఎరుగని
నా భావ సామ్రాజ్యానికి
అధిపతివై
హృదయసింహాసనము నధిరోహించి
ప్రేమకిరీటం తలను దాల్చి
నన్నేలుకో!
నీ లోకమంతా నేనుగా
నన్నే లోకాలుగా
ఓ నిత్యనూతన స్నేహదీప్తీ
నీకివే నా శుభకాంక్షలు

---

## నాయికోటి శివప్రసాద్

పరివర్తనోగాది

వచ్చేసింది ఉగాది పర్వదినం
ప్రకృతి కావ్యంలో ఒక సుందర పుట నిండిపోయింది
మనోహరమైన మరోపుట మన కందివ్వటాన్కి
క్రొత్త ఆశను నింపుకొని క్రొంగొత్త భావాల నిడుకొని
గతవత్సరం చేదు అనుభవాలు మళ్ళీ తనలో రానీయనని
అందమైన భావాలు నింపుకొని
మనోహర ప్రకృతిలో కలిసి వచ్చింది ఉగాది.
గతవత్సరపు రక్తపు మరకలు కఠినాత్మల పదఘట్టనలకు
తనలో తావివ్వని శపథంచేసి మరీ వచ్చింది
కరకు హృదయాల పద ఘట్టనచే
నలిగిన బ్రతుకుల విరిగిన మనసులకు
తనస్నేహ హస్తం అందించి చేయూత నివ్వాలని
ప్రపంచ రూప రేఖల్ని మార్చేసే
మూర్ఖపు మనుషుల్లో పరివర్తన తేవాలని
అమానుషత్వం నుంచి మానుషత్వంలోకి మార్చాలని
అజ్ఞానినుంచి సుజ్ఞానిని తయారు చేయాలని
పరుగెత్తే ఊహలతో పరుగు పరుగున వచ్చింది
మూర్తీభవించిన మంచి మనసు తిని
మంచి వాసన పరిమళించే సుగంధ ప్రకృతితో కలిసి
అనూహ్యంగా నడచి వచ్చింది ఉగాది
తల్లిని దరిజేరే పిల్ల మాదిరిగా
ప్రకృతి ఒడిలో ఉగాది చేరింది
ప్రళయాన్ని ప్రకృతి బీభత్సాన్ని సృష్టించి
ప్రజా జీవితాన్ని స్తంభించిన
ప్రజాపతికి వీడ్కోలు చెపుతూ
సుమనోహర కీర్తి చంద్రికలు దాల్చాలని
మానవాభ్యుదయ వీచికల మధ్య
పరుగులిడుతూ వస్తున్న అంగీరసకు
నా అక్షరజ్యోతి!

---

## అడిదం పాపారావు

''ఉగాదికి క్రొత్తపచ్చడి' నుండి

పచ్చడి చెయ్యండి
ఉగాది పచ్చడి చెయ్యండి.
కుట్ర మోసం దగాల నన్నిటి
బండకు వేసి నిర్భయమ్మనే
సనికిలి రాయితో
పచ్చడి చెయ్యండి
ఉగాది పచ్చడి చెయ్యండి. ......

ప్రతి వత్సరము ఉగాది ఎందుకు?
కుళ్ళు రక్తమును తీసేటందుకు!
గట్టి ప్రతిజ్ఞల చేసేటందుకు!
అలసిన గుండెల నూపేటందుకు!

---

ప్రకృతిలో మార్పు నిజమైన మార్పుకాదు. మానవత్వంలో వచ్చే మంచిమార్పు మంచితనానికి నాంది అయినప్పుడు నిజమైన ఉగాది అని హెచ్చరిస్తూ కొంతమంది వ్రాశారు. పేర్వారం జగన్నాథం, రావిశెట్టి,కరుణశ్రీ వ్రాసిన కవితల్లో భవిష్యత్తుపై ఆశను, నమ్మకాన్నిప్రకటించుకున్నారు. అదే కోవలో ప్రారంభించి క్రొత్తతనం వెలుగులో అసలు బాధ్యత మరచిపోవద్దని మనిషికి నీతులు చెప్పబోయాడు సి. యస్.ఆర్.

## పేర్వారం జగన్నాథం

'ఉగాది పాట' నుండి

మనిషిలో మానవత వికసించడం
ఉగాదికి సంకేతం
మనిషిలో మంచితనం చిగురించడం
వసంతానికి సూచితం

మానవతను మట్టిలో పారేసి
మంచితనాన్ని మరుభూమిలో పాతేసి
అభ్యుదయం తెస్తామనడం
ఆకసాన్ని కోస్తామనడం
ప్రజావంచనకు మెత్తని మార్గం
వానలేకుండా
వట్టి పిడుగులు రాలడం ...
మంచికైనా చెడుకైనా
మానవుడే కేంద్రబిందువు
ఒక కేంద్రంనుండి పుట్టిన తరంగం
కొలనంతా వ్యాపించినట్లు
మనిషిలోనే మంచితనం పుట్టి
సమాజాన్ని ఆవరించాలి

మనిషిలోనే మానవత వికసించి
పరిసరాల్లో పరిమళం గుబాళించాలి
ప్రతిమనిషీ విరబూసిన వృక్షంలా
ప్రకృతిలో తాండవించాలి
ప్రతికంఠం కోయిల పాటగా
జీవన మాధుర్యం వినిపించాలి
ఆనాడు మనకు ఉగాది
అదే భవితవ్యానికి పునాది.

---

## రావి శెట్టి

ఇది ఉగాది కాదు

ఉగాది వచ్చేసింది!
ఈరోజే ఉగాది వచ్చేసింది!!
పచ్చ పచ్చనిచేలు విచ్చీ విచ్చని పూలతో
రతీమన్మథుల వసంత విలాసాలతో
కమ్మని, కోయిలల, కలకూజితాలతో
ఉగాది పచ్చడి విందు భోజనాలతో
పంచాంగశ్రవణ తతంగాల మధ్య
తెలుగునాడులో "ప్రజాపతి" పేరుతో
వచ్చే ఈ ఉగాది, ఉగాది కానే కాదు.
ప్రేమ, సత్యం, శాంతి, అహింసామార్గంలో
అణగారిన బ్రతుకుల అజ్ఞాన తిమిరంలో
అక్షర ఆశా జ్యోతులు వెలిగించి, ప్రజాప్రగతికి
సామాజిక న్యాయంకూడా జోడించి,
సువిశాల విశ్వంలో సదా సర్వత్రా
మమతను పెంచి, సమతను పంచే రోజే
మానవాళికి నిజమైన ఉగాదిరోజు!
ఆ ఉగాదికి నాందిగా-
చివురించే వసంతానికి చిరునవ్వులే స్వాగతంగా
తెలుగునాడులో ఈ తెలుగు సంతవత్సరాది
జరుపుకొందాం, సంఘీభావంతో
దేశసమైక్యతా-సమగ్రతలు నిలుపుకొందాం!

---

## కరుణశ్రీ

సరిక్రొత్త ఉగాది

ఆంధ్రులిద్దరు కలిసినప్పుడు తీయగా
తెనుగులో మాటాడుకొనిన తీపి ఉగాది.
మధురమగు మనతెనుగు అధికార భాషయై
పరిఢవిల్లిన నాడె భద్రమైన ఉగాది.

నవరసాలములపై కవికోకిలలు రాగ
మాలాపునము చేయ అది వసంత ఉగాది
సత్యంబు శాంత్యహింసల గూడి నిలువెల్ల
పల్లవించిన అదే మల్లెపూల ఉగాది.

నిరుపేద వేడి కన్నీరు పన్నీరుగా
మార్పుగల్గిన లోకమాన్యమైన ఉగాది
పూరిండ్లు సౌధాల పొంత నౌదలలెత్తి
నిలుచున్న ఆనాడె నిత్యమైన ఉగాది

యువశక్తి యుగశక్తి నవనవోన్మేషమై
పొంగులెత్తిన విశ్వమంగళైక ఉగాది
"మాది" "మే" మను స్వార్థభేద బుద్ధి తొలంగి
"మనది" "మన" మను బుద్ధిగనిన మేలి ఉగాది ....

కర్మ వీరులపైన ధర్మమూర్తులపైన
సంఘసేవకులైన జాతి నేతల పైన
బురద జల్లెడు లేకి తరహా వరాహాల
తరిమి కొట్టిన నాడె సరసమైన ఉగాది

ఏది ఏది ఉగాది? ఏది దీనికి ఆది?
ఇపుడు వచ్చె ఉగాది ఇది ప్రమోద ఉగాది
ఈ అనంత విశాల కాలవాహినిలోన

ఎంచి చూడ అనాది! ఏది దీని పునాది?

---

**సి.యస్.ఆర్.**

''చెప్పకోయి నీగొప్పలు'' నుండి

వెన్ను చరచి అడుగుతోంది
అడుగు ఆపి చెప్పమంది
కొత్త వెలుగులో
కొంగొత్త గొంతుతో.

కలలు కనే వేళకాదు
కథలువినే జాముకాదు
నిందలేమి వేయవద్దు
నిజము మరచి మసలవద్దు.
గడ్డురోజు ఏదేనా
ఎగుడుమెట్టు నీపాలిట
చీకటి నిండిన చోటే
వెలుగుతోటి పనివుంది

గతంఅనే అనుభవంతో
వాస్తవాన్ని గుర్తించి
తిరుగులేని ధైర్యంతో
ముందుముందు సాగాలి
కదంతొక్కి ఆడాలి
కంచులాగ మోగాలి.
భ్రాంతి వదలి
బాధ్యత లెరిగి
ముళ్ళదారియే ఐనా
రహదారిగ మలచుకొని
పదిమందికి దారి చూపాలి
ప్రతి అడుగుకు జీవంపోయాలి
భద్రతకై వగచవద్దు
వాలుగాలి చూడవద్దు
కష్టమైనా నష్టమైనా
మానవత్వం చెదరకుండ
బతుకుకొక్క అర్థమిచ్చి
ముందుముందు సాగాలి

సుఖాలందు చిరునవ్వు
దుఃఖమందు గాంభీర్యం
ఆశయాన అబిమానం
నీసొత్తుగ నిలవాలి
శపథంచేసి కదలాలి.

---

అనంతంగా ప్రవహించే కాలమహాస్రవంతికి చిరునామా అతికించే క్షణానికి మారు పేరు మాత్రమే ఉగాది . కాలం కేలండర్లు, పంచాంగాలూ వ్రాసుకోవటానికి వాడుకునే కొలమానం కాదు. దాని తత్త్వమే మానవుని నిరంతర కృషి, ఆవేదన, అనుభవం అని మహావిజ్ఞానిగా అవతరించి మనకి బోధచేసిన కవి ఆరుద్ర. 'కాల ప్రవాహంలో యే యేడాదయినా ఒక నీటిబొట్టు'' అన్నారు.

**ఆరుద్ర**

నూతన కాల జ్ఞానం

ఈ కొత్త ఏడాది మారువేషం వేసుకొని
వస్తున్న పాతేడాదే అన్న భయం లేకపోలేదు
ఎన్ని ఉగాదుల్ని చూడలేదు ఈ కన్నులు
ఎన్ని ఉగాదులపై పాడలేదు మన పెన్నులు
పేరు మార్పేగాని తీరుమార్పు
గోరంతయినా వుంటే ఒట్టు
నానాటికి తీసికట్టు
కాలప్రవాహంలో యే యేడాదైనా ఒక నీటిబొట్టు

కాలం అనాది, అనంతం, అఖండం
దాని గమనం ఎప్పుడూ ముందుకు ముమ్ముందుకు
కాలాన్ని ప్రవాహంగా లెక్కగట్టడం
కాలవిభాగాల్ని లాంఛనంగా లెక్కపెట్టడం
పుట్టి బుద్ధెరిగినప్పట్నుంచి
పురుషునిగా కాలాన్ని భావించడం
మానవజాతి స్వభావం
ఇది మగవాడి అహంకార ప్రభావం

మూఢాచారాల ముళ్లచక్రాలు
తిప్పితే తిరిగే మర బ్రతుకులు
గాఢాంధకారంలో గానుగెద్దులు
కాలజ్ఞానాన్ని సంతరించుకోలేవు
వేల వేల వేల సంవత్సరాల
వేలావలయితనూ కాలస్వరూపం
ఏ కాలానికయినా పొడుగూ వెడల్పూ
ఎత్తూ అనే మూడు కొలతలుండవు
కాలం సాలీడు కడుపునుండి వచ్చేదారం
బాహ్యజగత్తులో కాలం స్తంభించడం ఉండదు
మానసిక జగత్తులో అది ఘనీభవించవచ్చు
కాల పరిగణన ఇప్పటిదాకా మానసికమే

కనబడక పోయినా కాలం శూన్యంకాదు
ప్రకృతి మిథ్యకాదు ప్రపంచం కల్లకాదు

కాయకష్టం చేసేవాళ్ళకి కాలం నిత్యసత్యం
తేర తిండి తినేవాళ్లక్లి తీరుబాటు
తినమరిగిన దార్శనికులు వినువీధిలోనూ
రాచరికాన్ని త్రిశంకువులా నిలబెట్టారు
ఏడాదికో గ్రహం రాజుట మరొకటి మంత్రట
ఫ్యూడల్ వ్యవస్థను సంరక్షించే మాయదారి భావ వాదాన్ని పాతిపెట్టి
కార్మికులు, కర్షకులు, కష్టజీవులు
నూతన కాలజ్ఞానాన్ని రూపొందిస్తారు
ఉదయాలు అస్తమయాలు
తారాగోళ నక్షత్ర సంభ్రమణాలు
కాలాన్ని కొలవడానికి పరికరాలు
ఋతువులు, అమాశలు, ఋతుపవనాలు
సేద్యానికి శ్రమజీవనానికి ఉపయుక్తాలు
చదువురాని తెలుగు రైతు
చక్కగా గుర్తించగలడు
చుక్కల్నీ వాటి లెక్కల్నీ
మబ్బుల్నీ వాటి తబ్బిబ్బుల్నీ
పాటు పడితే లోటు లేదని తెలుసు
పరాన్నభుక్కులకు చోటులేదని తెలుసు
వీరభోగ వసంతరాయలు వస్తాడని తెలుసు
విప్లవాన్ని తెస్తాడని తెలుసు
ప్రజలు తిరగ బడతారు
ప్రభువులు ఒరగబడతారు
పుడమి తల్లికి విడుదల
ఫ్యూడల్ జైలుగోడల నుండి విడుదల
ప్రజలు గెలిచే నూతన వ్యవస్థలో
ప్రభవా విభవా శుక్లాల పేర్లెందుకు
ప్రాభవానికి వైభావానికి శౌకల్యానికి దార్లుంటేచాలు
నూతనకాలజ్ఞానం ప్రగతికి ప్రాణం
కాల ప్రవాహంలో ఏ ఏడైనా నీటి బొట్టు
దాని మారు పేరు చెమటబొట్టు

---

వ్యంగ్యరచనకి ప్రయోజనం కల్పించి మహత్తర సందేశాన్ని మామూలు మాటల్లో చెప్పగల మహాకవి శ్రీ శ్రీ కూడా ఉగాదిపై ఒకసారి కాదు, రెండుసార్లు కాదు చాలాసార్లు వ్రాశారు. ''ఇది కేవలం తెలుగువారి పండగ'' అంటూనే సర్వమానవత్వానికి క్రొత్త చూపులు, క్రొత్త కళ్లజోళ్లు తొడిగించాడు.

## శ్రీ శ్రీ

### ('ఉగాది స్వగతాలు'లోంచి)

సామానుని స్వగతం

ఎన్ని ఉగాదులు రాలేదు!
ఇంకెన్ని ఉగాదులు పోలేదు–
ఎక్కడి దొంగలు అక్కడే
ఎక్కడి దొంగలు అక్కడే
అతుకుల బ్రతుకే ఎంతో భారం!
చావలేక జీవిస్తున్నాను!
నాకూ నవ్వుకు చాలా దూరం
నవ్వలేక ఏడుస్తున్నాను!
అక్కర లేదని చీకటిలోనే
ఆత్మ గౌరవం పారేసాను
నన్ను చూసుకొని నా పై నేనే
జాలిపొందడం మానేశాను!
నెత్తి నోరూ మొత్తుకొనీ –
ఇది నా కర్మని ఒప్పుకొనీ
భారతమాతకు జై అంటాను!

### ('పంచరాత్నాలు'లోంచి)

ఉగాదికి స్వాగతం
అఖండభారతం
(అదే జిన్నాగారు తన్నుకు పోగా మిగిలిన
అతుకు బొంత భారతం)
చెబుతోంది స్వాగతం
క్షమించాలి పొరపాటు
ఇది అఖిల భారత మహోత్సవం కాదు
కేవలం తెలుగువారి పండుగ.
ఇంటింటా వాళ్ళు జరుపుకునే పండుగ.
(అదే ఓ యిల్లంటూ
ఉన్నవాళ్ళ మాటే నేను చెప్పేది)
మన కాలమానం చాంద్రమానం
ఇలా ఎన్నో ఏడాదులు గడచిపోయాయ్
విచిత్రమైనది కాలం
దానికి బానిసవైపోయావంటే
అది నిన్ను అధఃపాతాళాని
కణిచేస్తుంది.
నీ అదుపులో దాన్నిపెట్టుకుంటే
నిక్షేపంలాగా అది నీ క్షేమం కోసం
పని చేస్తుంది.
కొండమీద కోడినైనా
తెచ్చుకోవచ్చు గానీ
గతించిన కాలాన్ని మళ్ళీ
కళ్ళ జాడ గలగడం కల్ల!

నెమరు వేసుకోవడం పశువుల లక్షణం
ముందుకు చూస్తూసాగడం మనుషుల లక్షణం
అంటే నిన్నటిమాట
మరచిపొమ్మని కాదు నేననేది.

('సాధారణ ఉగాది పచ్చడి'నుంచి)

దయచెయ్యండి దయచెయ్యండి
సాధారణ సంవత్సరంగారూ
దయచెయ్యండి
వద్దంటే మానేస్తారు గనకనా
వచ్చేశారుగా ఎలాగూ
అంచేత అందుకోండి స్వాగతం
సహజంగ విచ్చేసిన వచ్చేసిన
సాధారణ సంవత్సరంగారూ
స్వాగతం సుస్వాగతం మీకు
గుడ్‌మార్నింగ్ సాధారణగారూ
గుడ్‌మార్నింగ్ గుడ్‌మార్నింగ్
(ఈ ఉదయంలో ఏ గుడ్డూ లేకపోయినా)
గుడ్‌మార్నింగ్
సాధారణాఖ్య సంవత్సరంగారూ
అదేమిటి అంత బస్తాతెచ్చారు
అందులో ఏముంది. ....
మీరనుమతిస్తే బస్తాలో చెయ్యిపెట్టి చూస్తాను
థాంక్స్! ఇందులో ఏవేవో బోలెడు పొట్లాలున్నాయే
ఏదో ఒక్కటిమాత్రం బైటికి తియ్యమన్నారా
ఇదిగో ఇది మిఠాయి పొట్లం
నిరుడు దినపత్రికలో కట్టిన ఆంధ్ర సాహిత్యం
ఇలా చమురూడుతోందేమిటి
ఉత్త నూనె మిఠాయిలాగుందే
ఏమిటీ బూజు
పాతభావాల సంపాదకీయం
ఈనాటి ఆంధ్ర సాహిత్యం అంతా ఇంతేనా
బూజులూ - ఫోజులేనా
కాదు కాదు ఇంకో మంచి పొట్లం ఉందంటావా!
ఉండాలి ఉండి తీరాలి
సచేతనంగా యువతరం సంస్పందిస్తోంది
ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తోంది
తిరుగుబాటు గాలులు పీలుస్తూ పెరుగుతోంది
నిరాడంబరంగా దిగంబరంగా తిరుగుతోంది
ఈలోగా నేను చక్కని మన సంప్రదాయాన్ని మన్నిస్తూ
ఉడిపి హోటేల్లో ఉగాది పచ్చడి సేవిస్తాను.

---

సామాజిక స్పృహతో సంఘపు దురాచారాలని జంకుగొంకు లేకుండా అందరికి తెలిసివచ్చేలా శ్రావ్యమైన సరళిలో పద్యం వ్రాసి పాడగలిగిన వాడు సి.నా.రె. ఒక్కడే ఈనాడు అనవచ్చు. ''స్వరమెత్తి గంగలా ఉరికింది నాపాట'' అంటూ అందరనీ మేలుకొలపడానికి ప్రయత్నించాడు సి. నారాయణరెడ్డి తన కవితలో.

**సి.నారాయణరెడ్డి**
'నడక నాతల్లి' నుండి

ప్రతి ఉగాదికి పొంగి పలికింది నాపాట
స్వరమెత్తి గంగలా ఉరికింది నాపాట
రెక్కలు తెగిన పేదడొక్కలో పొడిచేటి
ఉక్కుగద్దల చూసి ఉరిమింది నా పాట

గాంధీ ప్రతిమపైన గడ్డకట్టిన నెత్రు
మరకలను కన్నీట కడిగింది నా పాట
ఎంతెంత మతసహన మీ గడ్డలో ఉందొ
మూసీనదిని దాటి చూసింది నా పాట.

సగటు మనుషుల గుండెసెగల నిట్టూర్పులకు
తడబడని మడమలను తొడిగింది నాపాట.
ఎన్నాళ్లు మూల్గుతావే కోకిలా! యాభ
యైదేళ్లు ఎప్పుడని అడిగింది నా పాట.

గొడ్డుపోయిన శబ్దకోటి పొదుగులు దువ్వి
మృతిలేని సత్యాలు పితికింది నాపాట.
ఇది తెలుగు నగరం; మరేది నా తెలుగనీ
ప్రతి బోర్డు పొట్టలో వెతికింది నాపాట.

స్వాభిమానం గుండె సంచిలో నింపుకొని
వసుధాస్థలిని చుట్టి వచ్చింది నాపాట.
పాతడప్పును గతం గోతిలో పూడ్చేసి
కొత్త చరితకు భేరి కొట్టింది నాపాట.

వరకట్న మికపైన పరమశిక్షార్హమను
మాటలకు తన మేను మరిచింది నా పాట.
కట్న మివ్వగలేని కన్నె బతుకేమిటో
అర్థమై పిచ్చిగా అరచింది నాపాట.

నెత్తిపై ఒక నిఘాకత్తి ఉందని హడలు
పిరికి నాడులను కనిపెట్టింది నాపాట.
ఏగాదెకింద ఏమే పంది కొక్కులో
కంటి కెమెరాతో అరికట్టింది నాపాట.

పైన చిరునవ్వు – లోలోన గోతులు తవ్వ
గ్రంథసాంగులను పసికట్టింది నా పాట.
ఆకులను వదలేసి అసలు వేళ్లే కొరుకు
పరమపురుషులను గుర్తు పట్టింది నా పాట.

ఏవి ఊసరవెల్లు లిపుడు కనపడవంటె
చుట్టున్న భక్తులను చూపింది నాపాట.
ఎందుకోయి సినారె ఇంతటి విసుర్లంటె
ననుచూసి చేదుగా నవ్వింది నాపాట.

---

సంఘాన్ని చుట్టి ముట్టిన చీకటి తెరలని వాటి వెనుక జరిగే అన్యాయాలని జ్ఞాపకం చేస్తూ సోమసుందర్ వ్రాసిన చాలా కవితలలో ఇది ఒకటి.

## ఆవంత్స సోమసుందర్

"వసుమతి కిరీటంలో తురాయి పూలు" నుంచి

అలనాటి చీకటి వేకువలో
అలా ఎందుకన్నా రబ్బా, గురుదేవులు?
నేడు నాజాతికెన్నో నవోృషస్సులు ...
చూడు తెరలి తెరలి సాగే తాజా ఉగాదులు!
వస్తూనే కొత్త తళతళలతో ఈ మెత్తని ఆమని
పూస్తూ పూస్తూన్న మల్లెల్ని, ఎర్రఎర్రని మోదుగల్ని
అందుకే కాబోలు తెచ్చింది పాదపాలతో సహా!
ఈ పురాణ భవంతిని ప్రేతాలవలె
వదలని చీకటి తెరలు
దర్జాగా ప్రజల రక్తాన్ని పీపాల కెత్తిన మరలు
తాముగా వచ్చి జరుపుతున్నాయి
వలంటరి డిస్క్లోజర్!

వర్తమానం మస్తకంపై వ్రేలాడే బూజులు
రేపటి ప్రత్యూషంలో సురభిళిస్తాయి జాజులుగా!
నిజ జీవితారోహణంలో
ఉద్యమోత్సాహ భంజకాలు
నేడు మటుమాయమవుతున్న సాలభంజికలు!

పరభాగ్యోస జీవుల వందిమాగధులైన
పాత కవిగాళ్ల  అవకాశవాదరాంథోళ్లు
ఔచిత్యం ఎరుగక దుఃఖభాజనంగా మ్రోగే చప్పుళ్లు
ఉగాది వస్తోందనగానే అంతరించాయేం ఇంతచప్పున?
పాతనాగరికతా పురోభాగులైన హాటకగర్భులు
హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నారా --
పహరాల పరిరక్షణలో!

నిన్న జ్ఞాపకం ఉందా?
టోపీ చంకక్రింద దాచేసుకొని
దొంగలా వంటసారా త్రాగి తూలుతూ వచ్చిన
ప్రొహిబిషను కానిస్టేబు కాలసారాంశాన్ని కలబరిగి
నిర్బంధంగా తీసుకుంటున్నాడా విశ్రాంతి?

---

ప్రతి సంవత్సరం వచ్చే ఈ ఉగాదినే రావద్దని నిరసించారు కొందరు. కారణం ప్రతిసారి మారని సంఘవ్యవస్థని స్మరణం చెయ్యలేక. ఆలోచన బాగుంది. ఆశావాదం నిరాశావాదంగా మరింది. వసంతంతో  సంబంధమే మరచి పోయారు సామాజిక స్పృహలో పడి.

## నిరసన కవులు

గాదెకింది ఉగాది

మళ్ళీ వచ్చావా ఉగాదీ,
మరోంపనేం లేదా నీకు ఉగాదీ
మొన్నంటే మొన్న దీపావళి,
నిన్నటికి నిన్న సంక్రాంతి
ఎన్నిటికని కవిత్వం రాసి చచ్చేది
కిందటేడురాసిన పద్యంలో,
పూర్తికాని చరణాలు
అలాగే ఉండిపోయినై,
వాటినేం చెయ్యను ఉగాదీ
పేరు మార్చి వచ్చావు,
కవిత్వాన్ని పరిమార్చి వచ్చావు
సామాజిక స్పృహతప్ప,
కవిత్వం పలికి చావడంలేదు
గుండెచప్పుడు వినిపిస్తే, ˚
సద్ధాంత కేసరులు చావగొడతారు
కాలెండర్ల లోంచి కవిత్వపు
గాదెకిందికి దూరిన ఉగాదీ
'స్వభావం' నుంచి పారిపో!

---

తెలుగుదేశం విడిచి దూరదేశాలలో స్థిరపడిపోయినా తెలుగువారికి నూతన సంవత్సరం ప్రారంభం సాంస్కృతికంగా ఇంకా "ఉగాది" అనే అనాలి. తమ తెలుగుతనం మరొకసారి గుర్తు చేసుకోడానికి పనికొచ్చే పర్వదినం. ఉత్తర అమెరికాలో వలస వచ్చిన వారికిది మరింత మంచిదినం.ఈ ఉగాదితో పాటు వసంతం కూడా వస్తుంది తెలుగు దేశంలో లాగే. ఆస్ట్రేలియావారికిది కుదరదుగా.

భారతం నుండి వేపపూవు దిగుమతి చేసుకోవటంతో పాటు, తెలుగు సంవత్సరాదినికూడా దిగుమతి చేసుకుంటున్నారు. ఇక్కడి తెలుగువారు కూడా భావగర్భితమైన ఉగాది కవిత్వం చెబుతున్నారు. శొంఠి శారదాపూర్ణ, ఇందిర కొల్లి , కె. సరోజ, వేమూరి వెంకట రామనాథం గార్లు ఇదివరకు వ్రాసి ప్రచురించిన కవితలు అందుకే చేర్చాను. ఈ ప్రవాసాంధ్రుల కవితలలో కూడా ప్రకృతిరమణీయతని గుర్తించి పలకడం, సంఘాన్ని కలవరపరిచే సమస్యలు విచారించడం, గతసంస్కృతీ పునస్మరణ, ఉగాదికి మనఃపూర్వక సుస్వాగతం కని పిస్తాయి. వీరి మనస్సులలో మెలుగుతున్నది ఆంధ్రమాతయే ఇంకా. బహుశః ఇందిర, శారదాపూర్ణల, కవితలలో కొంత వరకు తెలుగుతనం, అమెరికనత్వం సమన్వయం పొందాయనుకోవచ్చును. ఇలాంటి రచనలకోసం ఎదురు చూద్దాం.

## శొంఠి శారదా పూర్ణ

'శరన్నిక్వాణం' నుండి

ఏమన్నది ఏమన్నది
ఏమంటున్నది అది
వస్తుందా ఉగాది
ఏడాదికి ఒకసారే
వస్తుందా ఉగాది
అందరు చెప్పేమాటే
వేస్తుందట పునాది
దివనిశల చీకట్లని
మరిపించే శకాది
        పోయిన సంవత్సరాది
        ప్రథమదివసకాలంలో
        మనమంతా చెప్పుకున్న
        మాటలన్నీ ఏమైనై
        ఏదో ఒక సమయంలో
        ఎపుడో ఏదో అయితే
        క్షణం క్షణం అల్లాగే
        అవాలనీ అంటూంటే
ప్రగతి మాట మరి ఏమిటి
సద్గతి కాదా కల్లోల సరిత్పతి!
అసలు మాట అడుగంటితె
విడిపోడం కడు సులభం
కార్యానికి బలమా కయ్యం!
కాదా బుద్ధికి మూర్ఖత్వం వియ్యం!
వస్తుందా మరి ఉగాది
అవుతుందా దివ్యశకాది?
        కనిపించేది నిజమా
        గుండెల మండించేది నిజమా
        వివేకాన్ని కాల్చి కాల్చి
        కాష్టం చేస్తే ఆశని
        ప్రశ్నిద్దాం! ఎదిరిద్దాం!
        ప్రతిఘటనోద్ఘాటిద్దాం!
        మానవతా మరిసమతా
        ఏదీ దానికి ఎడ్రసు!
        రథికులమో పథికులమో
        ప్రవాసులం మనమంతా
        చేతబట్టవలసినదిక
        పగ్గాలే అది సత్యం
        వెయ్యాలిక ముందడుగు
        వెనక అడుగు మాట మరచి
        పరిష్కారమే లేని
        సమస్యలని పోషిస్తే
        మనసులోని దౌర్బల్యం
        ప్రాబల్యం కాదా మరి
ఏమిటి అంటున్నది
నైతికత్వం ఆత్మహత్యా!
కాదయ్యా కాదు కాదు
మనమంతా కలిసికట్టుగ
చక్కగ చేసిన సరి హత్య!
గర్వోద్విగ్న త్రేతాగ్నికి
        ఆజ్యధార మనంకాదా!
        అరే అరే అటుచూడూ!
        'భారతి' కాదూ ఆ 'సమిధ'.

---

## ఇందిర కొల్లి

'జీవితకోణాలు' నుండి

వసంతలక్ష్మి వస్తూనే
స్ప్రింగ్ క్లీనింగ్ మొదలు పెట్టింది!
'ఇంకానా నిద్ర, లేవండి' అంటూ
కప్పుకున్న దట్టమైన మంచుకంబళీ తీసి పారేసి
ప్రతీ చెట్టునీ, పిట్టనీ తట్టిలేపింది!

పచ్చని పచ్చిక తివాచీ పరచి
తొలకరి జల్లుల కళ్లాపి జల్లి
పూరేకుల, పుప్పొడుల
రంగవల్లులు దిద్ది పచ్చలపూసల తోరణాలు కట్టి
పగడాల పువ్వుల దండలు ప్రతీకొమ్మకు వేలాడ దీసింది!
అంతసేపూ అలా అచ్చెరువుగా
చూస్తూనించున్న సతతహరితాలనుకూడా
చిగురాకు పచ్చ కొత్తవలువలు కట్టుకుని
ఉగాది ఉత్సవ సన్నాహాల్లో సంబరాల్లో
అందరితో సమంగా పాలు పంచుకోమంది!
గోరింటాకు పండిన గులాబీరంగు
ముకిళిత హస్తాలతో
మాగ్నోలియా ముగ్ధలను ముంగిట నించోపెట్టి
అన్ని రంగుల పక్షులను
తమ జాతి వైషమ్యాలను మరచి
ఏక కంఠంతో గొంతెత్తి పాడమంది!
''ఉగాది నీకిదే మాస్వాగతం''.

---

## కె. సరోజ

ఉగాదీ ఎలాపయనమై వచ్చావు భరతఖండంనుండి!
ఊహలేకానీ ఎలావుంటావో నువ్వు నాకు తెలియడంలేదే!
శబ్దార్థ చంద్రికలోని అపురూపమేన అర్థానివా!
చిన్నయ బాలవ్యాకరణ మేధస్సువా!
పోతనగారి ఆరంభ పద్య పదరత్న సిరి తల్లివా!
చేమకూర పసవా!
త్రినగముల మధ్యన సృష్టింపబడిన తేజోమయరాశావా!
అప్పకవీయ సుందరివా! అధికార దర్పానివా!
అన్నమయ్య రాగలహరివా! క్షేత్రయ్య పదానివా!
త్యాగయ్య స్వరమాధుర్యానివా!
కాళిదాసు ప్రియనేస్తానివా!
ఎవరు పంపేరు నేస్తం నిన్ను!
పారిపోయివచ్చావా! పరవశించి నిలిచావా!
అవునేమో కదూ!
లేక అల్లసానివారి గజిబిజివా!
మామిడి చిగుళ్లను మాలగా ధరించి
శుకపికాలను వాహనాలుగా చేసుకుని
చిన్నారి కోయిల సన్నాయిమేళంతో
నవ వధువై అరుదెంచావా!
ఉగాదీ ఓ అంగిరస వసంత పల్లవీ!

---

## వేమూరి వేంకట రామనాథం

శుక్ల

ప్రభవ పదమ్ముల చాయల
విభవకు వీడ్కోలు తెల్పి పృథివీ స్థలిపై
శుభముల పంటగ సంధ్యా
నభోంగణము కెంపులూర నవ్వుము శుక్లా.
        రావమ్మ స్వాగతాంజలి
        తో వేకువనుండి హృదులు తోరణమ్ములుగా
        నీ వాల్లభ్యము చిందుల
        కై వేచిన మా ప్రమోదఖనీగా శుక్లా.
నీయక్కల స్తన్యముతో
బాయని యాకలిని కొందు పసిగందులపై
నీ యమృతేక్షణ ధారా
శ్రేయస్సులు చిల్కి యాదరించుము శుక్లా.
        మీరిన క్రౌర్యము చీకటి
        చారలతో శుక్లపక్ష సౌదామని సొం
        పారగ చేయుము నిచ్చలు
        పేరుకు సార్థక్య మొదవు విశ్వ చరిత్రన్.
నీకును మా భూమాతకు
ప్రాకృత వాత్సల్య దివ్య బంధమ్ములుగా;
నీకును వరుణుని నెచ్చెలి
యౌ కాదంబినికి కూడ, ఔనా శుక్లా.
        మరి యాదవ జలదమ్ముకు
        ''కురిపించుము క్షీర'' మంచు కువలయమునకున్
        ''నిరతాక్షయ సస్యశ్రీ''
        ''దరహాసము చిమ్ము'' మంచు తన్మయ దీక్షన్.
అంతమెరుంగని విశ్వ
స్వాంతము నుబికించు రుధిర భంగావళిలో
వంతులు పడి నేటికి
మాచెంతకు చేరితివి ప్రమద చిహ్నద్యుతిగా.
        ఏటేటి రాకపోకల
        పాటున నీవును చరిత్రవై పో మునుపే
        చేటెదిగిన భువిని జగ
        న్నాటక సూత్రముగా శాంతి నాటుము శుక్లా.

| |
|---|
| కొత్త సంవత్సరం ''యువ'' సంవత్సరాన్ని స్మరిస్తూ, మెచ్చుకుంటూ,ఆహ్వానిస్తూ వ్రాసిన కవితలు ఈ సంచికలో వేరేగా ప్రచురించబడ్డాయి - - - పి.వి.జి. |

# మెఱుపులు: తూర్పు యూరప్

వేమూరి వేంకట రామనాధం, Piscataway, N

ఇటీవలి సంవత్సరాలలో నేను తూర్పు యూరప్ ఎక్కువగావెళ్ళుతూ ఉండటం సంభవించింది, వృత్తిధర్మ కారణంగా. ఆ దేశాలలో కమ్యూనిజం చరిత్రలో చినికిపోయి ప్రజాస్వామికం, దానితో పాటు మార్కెటు విధానం అభివృద్ధి చెందుతూ ఉండటం, కనులార చూచే అవకాశం నాకు తఱచుగా లభించింది. ఆ పరిణామ క్రమంలో కొన్ని విపరీత పరిస్థితులుకూడ గోచరమవుతున్నాయి. అవి క్లుప్తంగా వివరిస్తాను.

మార్పు అన్నది – ఏ మార్పు అయినా – సులభంకాదు. నలభై ఏండ్లుగా నియంతృత్వంలో, కమ్యూనిజమ్క్రింద కుమిలిపోయినదేశాలలో ప్రజాస్వామ్యం గాని, మార్కెటు విధానంగాని నెలకొల్పబడవలెనంటే ఎంతో ప్రయాసతో కూడిన పని. నెమ్మది మీద ఆ మార్పులు వస్తే పరిణామక్రమం ఒక రకంగా ఉంటుంది. త్వరితగతిలో మార్పులు ప్రవేశ పెడితే వాటితీరు వేరు. ప్రజలకు మార్పులకు మధ్య నెలకొనే సంబంధాలు మరొకవిధంగా ఉంటాయి.

ఈ రెండు విధానాలకు కొంత భేదం ఉన్నట్లు తోస్తుంది. సూక్ష్మంగా చెప్పవలెనంటే, కమ్యూనిజం ఎంత అనుచితమైన రాజకీయ, ఆర్థిక విధానమైనా, ఆ రోజులలో అందఱకు పని ఉండేది. దాదాపు ప్రతి ఒక్కరు ఏదో ఉద్యోగంలో నియుక్తులై ఉండేవారు. సంస్థలలో కావలసి సంఖ్యకన్న ఎక్కువమంది పనిచేస్తూ ఉండేవారు. నిజమే, వారి కార్మికవిధానాలు అంత ఫలవంతమైనవికాదు, నిజమే. కాని, ఎవ్వరూ నిరుద్యోగ సమస్యతో బాధపడేవారుకాదు. ఇది ఏ సంఘానికైనా ఎంత విశేష లక్షణమో ఇప్పుడు అర్థం అవుతుంది. ఏ 15 శాతంగానో ఈ రోజులలో నిరుద్యోగ సమస్య వారిని పీడిస్తోంది. మార్కెటు విధానం అనేక విధాలుగా అవతరిస్తూ ఉండటంవల్ల, తమ ఉత్పాదనచక్రంలో ఉన్న లోపాలు క్రమంగా సరి దిద్దబడటంవల్ల, ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఇదివఱకు సంపాదించే వారిలో ఎంతో మందికి ఈ నాడు నెల నెల ఆదాయం వచ్చే అవకాశం పోయింది. ఈ విధంగా వారికి ఆర్థికంగా కష్టాలు కల్గుతున్నాయి.

ఈ ఆర్థిక ఫలిత మొక్కటే కాదు పేర్కొన వలసినది. అంతకన్న మించిన దౌర్భాగ్యం మఱొక్కటి ఉన్నది. 'ఉద్యోగం పురుష లక్షణం' అన్న సామెత మీకు తెలిసే ఉంటుంది (ఈ రోజులలో అది 'స్త్రీ'కి కూడా వర్తిస్తుంది అనుకోండి.) ఉద్యోగం మానవ లక్షణంగా బ్రదికినవి నిజంగా కమ్యూనిస్టుదేశాలే. ఆ పరిస్థితి మారగానే, యీనాడు నిరుద్యోగానికి లోనైన వారికి ఇంట్లో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుండటం 'వీడికి పని లేదు' అని మిగత కుటుంబసభ్యులు, సహచరులు అనుకొనటం, ఒక మానసిక సమస్యగా పరిణమిస్తున్నది. అది వఱకు లేని అంతర్యుద్ధం మనస్సులో చెలరేగుతోంది. ఉద్యోగం ఉన్నవారి మనస్సులలో కూడ మునుపు లేని క్రొత్త దిగులు – ఉన్న ఉద్యోగం పోతుందేమోనని – ఉత్పటిల్లుతోంది. కుటుంబంలో దగ్గఱి సంఘంలో తమ స్థానం గుఱించి ఆందోళన, అసంతృప్తి చెలరేగుతున్నాయి.

ఇంతే కాదు. ఈ దేశాలలో ఇది వఱకు లేని మఱొక విచిత్ర పరిస్థితి రేకెత్తుతోంది. 'నేరం', కారణం ఏదైనా కావచ్చును, కమ్యూనిజం రోజులలో చౌర్యం, మోసం, ద్రవ్యం కోసం దురాశ మొదలయినవి చాలా పరిమితంగా ఉండేవి. ఈనాడు వెనుకటి 'బందోబస్తు' సడలింది. వెనకటి ఉద్యోగ ప్రాప్తి సన్నగిల్లింది. పైగా ప్రతి వస్తువు – ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంటి అద్దెలు చాలా ప్రియం అవుతున్నాయి. అంతే కాదు, డబ్బు ఏదో విధంగా చేసికొనటం అత్యవసరమని, అదే అభివృద్ధికి లక్షణమని ఒక దురూహ ప్రజలలో బయలుదేరుతున్నది.

ఈ ఊహకు ప్రోద్బలం కల్గజేసే పరిస్థితులు వారు కనులముందు తిలకిస్తూ ఉన్నారాయె. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటువర్గాలకు అమ్మటం నేటి ఆర్థిక పరిణామాలలో ప్రధాన భాగం అయింది గదా. అ అంత సులభం కాకపోయినా, అతి శీఘ్రంగా చేయవలెనన్న ప్రయత్నా జరుగుతున్నాయి. పశ్చిమ దేశీయుల సలహా కూడా అటే మొగ్గుతున్న ఈ అమ్మకములో ఎన్ని దగాలు జరుగుతున్నాయో భగవంతుడికే యెఱ 'తెలివి'గల వాళ్ళు తమ చాకచక్యం ఉపయోగించి ప్రభుత్వ సంస్థ ఆస్థులను స్వంతం చేసుకొంటున్నారు. వెనుకటి రాజకీయ విధానం పై పదవులలో ఉన్నవారు తమ 'శక్తి'ని ఉపయోగించుకొని వీలుం నంత తొందరగా, వీలయినంత ఎక్కువగా భాగ్యవంతులు కాజూస్తున్నార (వీరిని నోమెన్క్లాటువ వర్గం అంటారు.) వెనకటి రోజులలో భా వంతులయ్యేందుకు అవకాశాలు ఉండేవికావు. ఏదో మార్గంలో సొవ చేసికొనటం మంచిది కాదు అన్న 'శీల' విషయకమైన ఆంక్ష సంఘా పీడిస్తూ ఉండేది. ఏ కొలదిమందో చీడపురుగులు ఉండేవారనుకోం (ప్రతి సంఘంలోను ప్రతి నిత్యం కొందఱు ఉంటారు.) ఆ పురుగ సంఖ్య విరివిగా పెరుగుతోంది, ఎటు చూసినా ఝుమ్ము మంటున్నాయి ఒక క్రొత్త'నైతిక' పరివర్తన ప్రవేశమవుతోంది. సమయం మంచిపోకుం భాగ్యం ఏర్పరచుకోవాలన్న ఉద్దేశ్యం చాలా మందిని దాదాపు అందఱి ఏకాంతగానైనా – ఉబలాటపరుస్తోంది.

ఇంతే కాదు. పనిలేనివారు, చేతిలోపైసలు లేని వారు, పరి ప విధాల ఆలోచించటం మొదలుపెట్టారు. ఇదివఱకులేనంతగా నేరచింత నేరాచరణ గోచరమవుతున్నాయి. ఎంతవఱకు వచ్చిందంటే, ఈ మ, యునైటెడ్ నేషన్స్ ద్వారా నాకు వార్సాలో టాక్సీ నడుపుతూ ఉ డ్రైవరొకడు, నేను క్రాకోవ్ వెళ్ళేప్పుడు, రైలు స్టేషను దగ్గఱ ప్రతే కంగా హెచ్చరిక చేశాడు,'అక్కడ దారిలోపోయే ప్రతి టాక్సీ ఎక్కకం ఫలానా ఫలానాకంపెనీ బోర్డు ఉన్న టాక్సీని మాత్రమే తీసికొండి,' అ 'ఏమ'ని అడిగితే, 'అంతా మాఫియా, మాఫియా' అన్నాడు వికటం మాఫియా అన్నది చాలా వాడుకపదం అయిపోయింది యీ దేశాలల (క్రాకోవ్ అంటే, ప్రస్తుతపు పోప్ పెరిగి పెద్ద అయిన అతి పవిత్రవె స్థలం.)

వార్సాలో పురాతన పట్టణభాగం ఎంతో సుందరంగా ఉంటుం అక్కడి రెస్టారెంట్లు, చేతిపనుల వస్తువుల దుకాణాలు, వీధులలో ప్రదర మయ్యే దేశీయ కార్యక్రమాలు ఆకర్షణీయంగా ఉంటాయి. అక్కడివా కాక విదేశీయులు ఆ ప్రాంతంలో కొంతకాలం గడుపుతారు, పోలం వెళ్ళినప్పుడు, ఈ మధ్య అక్కడి వ్యాపారస్థులందఱు ఉమ్మడి సమ్మెచేశారు, కొన్ని దినాలు తమ వ్యాపార స్థలాలను మూసివేశార ఎందుకంటే, అక్కడ ఇప్పటికే రెండు రౌడీముఠాలు చెలరేగినాయి వీరి దగ్గరనుండి నెలకు 10,000 డాలర్ల వఱకు 'జులుం' లా తున్నారు. ఈయనివారి కర్మంమీరు ఊహించుకోండి. ఈ 'జబర్ద ఆపగలశక్తి ప్రభుత్వశాఖలకు – పోలీసువారికి – లేకపోతోంది. కారణం – శోచనీయమైన కారణం –వారిలో కొందరు ఈ ముఠా మిత్రులు, బావమరదులునట! ఇది బహుజన ప్రసిద్ధమైన వదంతి. ఇ యే మాత్రం నిజమైనా, ఎంత దురదృష్ట పరిస్థితియో గమనించం ఈ అవినీతిని, నేరకాండను కాపిటలిజం తోటకూర రోజులలోనే త్రుం వేయక పోతే, అది నాగుపాములా బుసలుకొడుతుంది, రాను రాను.

క్రొత్త 'ఆర్థికవిధానం వచ్చేపద్ధతులలోనే దురాశకు, నేర చింతన త్రోవ లేర్పడుతున్నాయనిపిస్తుంది. ఆ విధానం మంచిదేకాని త్రోవలు మంచివి కావు. అకస్మాత్తుగా ఈ మార్పులు రావటం ఇలాటి ఇబ్బందులు విరివిగా విశృంఖలంగా కలుగుతున్నాయి. మారి కొం మెలమెల్లగా మార్పులు ప్రవేశ పెట్టరాదా అంటే, రెండు చిక్కు

ఉన్నాయి కనీసం.

ఒకటి: తమకు సాయం చేస్తామంటూ ఊరించే పశ్చిమ దేశాలవారు, 'మీరెంత శీఘ్రంగా మార్పులు తెచ్చుకుంటే, ఎంత త్వరగా ఆర్థిక విధానాలను మార్కెటు ముఖంగా నెలకొల్పితే, అంతగా మేము ద్రవ్య సహాయం చేస్తాము' అంటున్నారు. మరి, ధనమూలమిదంజగత్తుగదా, ఎవరికైనా ఆశ ఉంటుంది. అవకాశం ఎందుకు చేయి జార్చుకోవాలి?

ఇక రెండవది: ఇంకా బలవత్తరమైన హేతువు. ఎలాగో దేవుడి పుణ్యమా అని – బహుశా గోర్బచేవ్ అవతారం రూపేణా – కమ్యూనిజం తొలగిపోయింది. దాదాపు ఒక్క దెబ్బని అన్నట్లు. అది తిరిగి రాకూడదు, అన్నది వారందరి ప్రధాన రాజకీయ నిశ్చయం, ఆరాటం. అది రూపులేకుండా చరిత్రలో కలిసిపోవలెనంటే, ప్రభుత్వానికి ఆర్థిక వ్యవస్థల ద్వారాను, ఆర్థిక విధానాలవల్లను (కంట్రోల్సు వల్ల) అధికారం తిరిగి దక్కకూడదు. ఇది ఒక్క మార్కెటు విధానం వల్లనే సాధ్యమవుతుంది. అది ఎంత శీఘ్రంగా అవతరిస్తే అంత నిశ్చయంగా కమ్యూనిజం రాజకీయంగా వెనుక బడుతుంది. లేదా, అది తొంగిచూసే భయం ఉంది.

ఈ సర్వసమ్మతమైన కారణానికి –దురదృష్ట వశాత్తూ – ఇరు ప్రక్కల పదును ఉన్నది. ఆర్థిక పరిణామాలలో శీఘ్రత కోసం వారందఱు తహతహలాడుతున్నారు, అయితే ఆ పరిణామాలతో పాటు అసమంజసమైన నైతికపరిణామాలు కూడ ఎన్నో కలుగుతున్నాయి. నైతికంగా సంఘం గాడితప్పిందంటే అది తిరిగి పట్టాల మీదకు రావటం అంత సులభం కాదు. ప్రత్యేకంగా విచారం కలిగించే విషయమేమంటే, కాపిటలిస్టు దేశాలలోను, అభివృద్ధి చెందిన దేశాలలోను, అభివృద్ధితో పాటు ఏదో కొంతగా అవినీతి ప్రవర్తనలు చెలరేగుతుంటే, ఈ దేశాలలో మార్కెటు విధానం తొలి దశలలోనే అవినీతి ప్రవర్తనలు పట్టం కట్టుకుంటున్నాయి.







## విదేశంలో విద్యార్థులం

తెలుగింట వంకాయ గుత్తివెట్టి వండినారట నేడు
రష్యాలో రొట్టెముక్కలపై నెయ్యిరాసుకొని తిన్నాను నేను
ఫోనులో అమ్మమాటలే కమ్మని అరిసెలనుకొని చెవులతో తిన్నాను
బొబ్బట్లు, పులిహోర, బూంది లడ్డూలు బాగా తిన్నారుట
సలాడ్లు సూపులతో సరిపెట్టుకున్నాము మేము విద్యార్థులం
తెలుగింటి తాలింపు ఘుమఘుమలు తలపులలో తేలితే
కలలలో తేలి కంచం ముందు వాలి కమ్మని భోజనం కానిచ్చాం.
చల్లగా వచ్చిన చలికాలంతో మా కల చెదిరిపోయింది
డాక్టర్లవ్వాలని కొందరు, ఇంజనీర్లవ్వాలని యింకొందరు
ఇలా యిరుగు దేశంలో యిరుకున పడ్డారు.
పండగపూట పాయసాల పరిమళాలు తల్చుకొని పాట్లుపడి
ఇంగువలు ఇంటివాసనలతో ఇక్కట్లుపడి
ఆలుగడ్డ చిప్స్ అప్పడాల రుచులనూహించుకున్నా.
బోర్ష్* తింటుంటే సాంబారు గుర్తొచ్చి బోరుమన్నాము
బెండాకాయ, దొండకాయ, కాకరకాయ, ఆహా! ఏమాకూరలు!!
కానీ కారెట్టు కంటికి మంచిదని సరిపెట్టుకున్నాము
ఆలుగడ్డతింటే తెల్లవారంత యెత్తౌతామని తలపెట్టుకున్నాము.
బీటురూటుతింటూ సాటిలేనిమేటి వారౌతామని మభ్యపెట్టుకున్నాము.
దుంపకూరలు తింటూ అరణ్యవాసం చేస్తున్న ఇనకులవారసులం
లెనిన్ తాతగారి గురుకులాన మేం విద్యార్థులం.

* బోర్ష్ – బీట్‌రూట్ సూప్

–రమ్య

*Kiev, Ukraine*

## ఉగాది లక్ష్మి

చిలుకాకుపచ్చ చీర కట్టి
నుదుట పెద్ద బొట్టు పెట్టి
కాలియందియల రవళి అని
అందరిని పలుకరింప నేడు
కదలి వచ్చె ఉగాది లక్ష్మి
మత్తెక్కిన కోకిల గానం
స్వాగతం నీకు పలుకగా
కవితల తోరణాలు ముంగిట కట్టి
కవితాగోష్టులు పెడ్తున్న
ఆనంద ఉగాది చేసస్తున్న
తీపి పులుపు చేదులు మేళవించి
ఉగాది పచ్చడి చేసి తింటున్న
గుడి ముందు పంచాంగ శ్రవణమింటున్న
ఆనంద ఉగాది చేస్తున్న

– దూపాటి
శేషుకుమారాచార్యులు

*Sarapaka, A.P.*

## Numero Uno

ఊళ్లోనే ఇల్లు
ఐనా
అడుగుల చప్పుళ్ళులేవు
అశ్వపదఘట్టనలు లేవు
హారన్లులేవు

వీధుల్లోనే నడక
ఐనా
నిలకడ కలిగిన కనులు
అలసట ఎరుగని పనులు
సాయంత్రం కొండగాలి
చుట్టూరా స్నేహితులు
పట్టరాని సంతోషం చలికాలం.

లోకంలోనే బతుకు
ఐనా,
ఈ మాటలు నిదురించు రాత్రి
మౌనంలో సౌందర్యం
దీపంలో సహచర్యం
ఒక్కనిలో ఒక్కనిజం
ఒకహోయి.

– కనక ప్రసాద్

*Gainesville, FL*

# Individual Asset Planning Corporation (IAPC)

IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.

IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.

IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.

Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.

We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.

IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.

You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.

Ram Kolluri, Principal
Individual Asset Planning Corporation
Investment Management Advisors
103 Carnegie Center, Ste. 100
Princeton, NJ 08540
(609) 452-2929 - (800) 637-9955

# హైదరాబాదు లేఖ – ఏప్రిల్ 1995

శిశిరంలో రాలిన ఆకులతోబాటు భావనామ సంవత్సరంకూడా కాలగర్భంలో కలిసి పోయింది. కేంద్ర మంత్రి వర్గం పునర్వ్యవస్థీకరింపబడింది. మాధవరావ్ సింధియా, చిదంబరం ఇత్యాది ఆరుగురు మంత్రులు చేరారు. ఈ జాబు మీరు చదివేనాటికి మహారాష్ట్ర, గుజరాత్, ఒరిస్సా, బీహార్, అరుణాచల ప్రదేశ్‌ల ఎన్నికల ఫలితాలు తెలిసేవుంటాయి. భారత రాజకీయాలపై వీటి ప్రభావం తీవ్రంగా ఉండబోతున్నది. అర్జునసింగ్, ఎన్.డి. తివార్ ప్రభృతులు కాంగ్రెసుపై తిరుగుబాటును ప్రదర్శించారు. ద్రవ్యోల్బణం రేటు పెరిగింది. పి.వి. రాజకీయసంక్షోభంలో చిక్కుకున్నారు. స్టాక్ మార్కెట్ ఇండెక్స్ పడిపోయింది. రాష్ట్రపతి భవన్‌లోని మొగల్ గార్డెన్స్‌ను సామాన్యుని సందర్శనానికి తెరిచారు. వయోవృద్ధ గాంధేయవాది మాజీ ప్రధాన మంత్రిగా మొరార్జీ దేశాయ్ తన శతజయంతిని విజయవంతంగా జరుపుకున్నారు. ప్రధాని పి.వి. నరసింహారావు శుభాకాంక్షలు అందజేసి వచ్చారు. మద్రాసులో జయలలిత జన్మదినోత్సవ సందర్భంగా ఆమెను మహా దుర్గగా, మేరీమాతగా చిత్రిస్తూ నగరమంతా వాల్‌పోస్టర్స్ అతికించారు.

తెలుగు విశ్వవిద్యాలయంవారు వనారస గోవిందరావు సంస్మరణసభ నిర్వహించారు. ఆ సందర్భంగా సురభి నాటకం కంపెనీవారు మాయాబజార్ ప్రదర్శించారు. అద్భుతంగా వుంది. ఒకప్పుడు ఇవి నలభై ( సురభి) సమాజాలు ఉండేవి. ఇప్పుడు పోషణలేక నాలుగుగా మిగిలాయి. అయోగ్యులైన సినీతారలకు కోట్లు ఇచ్చే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు, ప్రవాసాంధ్రులు, ఇలాంటి సంస్థలను ఎందుకు పోషించరు??

మణిపూర్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. ఎన్.టి. రామారావుగారు నక్సలైట్లుపట్ల ఉదారవైఖరి అవలంబిస్తున్నారు. లక్ష్మీపార్వతిపై నన్నపనేని రాజకుమారి అవినీతి ఆరోపణలు ప్రతిదినం చేస్తున్నారు. (ఇరువురూ తెనాలి వారే కావడం గమనార్హం) రెండు రూపాయల బియ్యం పథకానికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని తెలుగు దేశంవారు విమర్శిస్తున్నారు.

తెలుగు విశ్వవిద్యాలయం ప్రారంభమై పది సంవత్సరాలు గడిచింది. అందువల్ల దశాబ్ది ఉత్సవాలకు సన్నాహాలు మొదలైనాయి. ఆంధ్ర సారస్వత పరిషత్‌లో సంస్కృతీ సప్తాహం (ఏడు రోజులు) విజయవంతంగా జరిగింది. హైదరాబాదుకు సమీపంలోని యాదగిరి గుట్ట చాలా ప్రసిద్ధమైన వైష్ణవ పుణ్య క్షేత్రం. మార్చి రెండవ వారంలో బ్రహ్మోత్సవాలు జరిగాయి. కిడాంబి రఘునాథ్‌గారు సికిందరాబాద్ వజ్రమ్మ ఆడిటోరియంలో చి.సౌ. ఉష వివాహం నిర్వహించిన సందర్భంగా వెంపటి చిన సత్యం, శ్రీరాం వేంకట భుజంగరాయ శర్మగార్లుకూడా వచ్చారు. నేను వారితో వ్యక్తిగతంగా మాట్లాడినప్పుడు అన్నమయ్యపై నృత్యరూపకం (కూచిపూడి యక్షగానం) నిర్మించే ప్రయత్నంలో వున్నట్లు వ్యక్తం చేశారు. 'తపోవన్' సాంస్కృతికసంస్థ గ్రంధాలయ సంస్థాపనాదినాన్ని జరుపుకుంది. ప్రముఖ సాహితీవేత్త పోతుకూచి సాంబశివరావు, డాక్టర్ నిడమర్తి నిర్మల ప్రభృతులు పాల్గొన్నారు. (ఈమె లోగడ తానా సభలో 'సరస్వతీ విజయ సభ' సాహిత్య ప్రదర్శన ఇచ్చింది) ఆంధ్రప్రభ వారపత్రిక సంపాదకులు శ్రీ వాకాటి పాండురంగరావు గారికి షష్టిపూర్తి ఉత్సవం జరిగింది. సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా రాజస్థాన్ పత్రిక ఎం.డి. శ్రీ గులాబ్ కొఠారి విచ్చేశారు. వాకాటివారు కథారచయితగా లబ్ధప్రతిష్ఠులు. హైదరాబాదు సాంఘీనగర్‌లో ప్రపంచ చదరంగపు పోటీల్లో గోటాకాంస్కీ (అమెరికా) సెమిఫైనల్స్‌లో విజయం సాధించారు. దూరదర్శన్‌లో ఈ పోటీలకు మంచి కవరేజ్ లభించింది.

మాజీ కేంద్ర మంత్రి ఓం మెహతా ప్రముఖ విద్వాంసుడు ఆకాశవాణి మాజీ ప్రొఫెసర్ శ్రీరామ మూర్తి రేణు, అవిభక్త పంజాబు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాంకిషన్ కన్నుమూశారు. బందిపోటు దొంగల రాణి ఫూలన్‌దేవి బౌద్ధమతం స్వీకరించింది. ప్రముఖ జానపద సాహిత్య విద్వాంసుడు ఆచార్య బి. రామరాజుకు నేషనల్ ప్రొఫెసర్‌షిప్ లభించింది. కాశీలో ఔరంగజేబు నిర్మించిన మశీదుస్థలం హిందువులకు అప్పగించాలని విశ్వనాథ విమోచన సమితి (అయోధ్య ఉద్యమంలాగ) క్రొత్త ఆందోళన ప్రారంభించింది.

'అమెరికా వలస'ల గూర్చి స్థానిక పత్రికలో ఈ మధ్య ఒక వార్త వచ్చింది. దాని సారాంశం ఇలా వుంది. 1990 నాటికి వివిధ దేశాలనుండి (ఇండియాలో సహా) వలస వచ్చినవారి సంఖ్య రెండుకోట్ల 54 లక్షలు దాటటంతో, 1991 జనాభా లెక్కలు 27 కోట్ల యాభై లక్షలు దాటాయి. 20 00 సంవత్సరం నాటికి యాభైశాతం వలసల ప్రజలే ఉంటారని జెన్నిఫర్ డే అనే అమెరికా జనాభా అధ్యయన సంస్థ ప్రముఖులు పేర్కొన్నారు. ప్రతి ఏటా ఎనిమిది లక్షల ఎనభై వేలమంది అమెరికాకు వలస వస్తూ వున్నారట. ఇందులో తెలు గువారి శాతం ఎంతో భారతీయుల శాతం ఎంతో మనవారు సర్వే నిర్వహించ వచ్చు.

వయోవృద్ధ పండితుడు కళాకారుడు శ్రీమాన్ తిరుమల శేషాచార్యులుగారు తన 80వ జయంతిని వైభవంగా నల్లకుంటలోని స్వగృహంలో నిర్వహించుకున్నారు. అవకాశం ఇస్తే మళ్ళీ కృష్ణుడు వేషం వేసి రాయబారంలోని పద్యాలు పాడాలని వుంది అంటున్నారు శేషాచార్యులవారు. ' విశ్వసాహితి' అధినేత పోతుకూచి సాంబశివరావు తన 43వ సాహితీ మహోత్సవం ఆత్మీయంగా జరుపుకున్నారు. అమెరికాలో మూడు నెలలు ఉండి శ్రీమతి ఉమా రామారావు హైదరాబాదు వచ్చారు. 'సినిమా కళాకారులను మాత్రం పిలవాలి' అని కొందరు చికాగో అమెరికా తెలుగు సభల ప్రముఖులు అన్నట్లు వార్త వచ్చింది. ఇది ఎంతవరకు నిజం?? 'తెలుగు జ్యోతి' జనవరి సంచిక అందింది. శ్రీ భావరాజు మూర్తి, శ్రీ పెమ్మరాజు వేణుగోపాలరావుగార్ల సంయుక్త కృషి ఈ ప్రత్యేక సంచిక వెనుక స్పష్టంగా కనబడుతున్నది. మూర్తిగారికీ, రావుగారికీ అభినందన వందనాలు!! వివరాలు మళ్ళీ రాస్తాను.

యువనామ నూతనసంవత్సర శుభాకాంక్షలతో.....

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, 2 ఏప్రిల్, 1995

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

| శ్మశానవాటిక | జి.జాషువ | అనువాదం : పి.వి.జి. |
|---|---|---|
| **Burial Ground** | **G.Jashuva** | **Translation: P.V.G.** |

*Padma bhushana, Kalprapoorna, Navayuga Kavichakravarti are some of the titles with which the Telugu literary world addresses the poet, **Gurram Jashuva**. Born hundred years ago, he became the symbol of courage and perseverance through his lyrical poetry. This year centennial celebrations are being contemplated to honor him and his contributions.*

ఎన్నో యేండ్లు గతించిపోయినవిగాని, యీ శ్మశానస్థలిన్
గన్నుల్ మోడ్చిన మందభాగ్యుడొకఁడైనన్ లేచిరాఁ, డక్కటా!
యెన్నాళ్ళీచలనంబు లేని శయనం? బేతల్లలు లల్లాడిరో!
కన్నీటంబడి క్రాఁగిపోయినవి నిక్కంబిందు పాషాణముల్!

Years roll into the past yet no unfortunate one whose eyes
Closed here in this burial ground gets up to come back to life.
How long is this motionless sleep? Whose mothers suffered?
Drenched by their tears even stones are sizzling indeed.

ఆకాశంబును కాఱుమబ్బుగము లాహారించె; దయ్యాలతో
ఘూకంబుల్ చెరలడసాఁగినవి; వ్యాఘోషించె నల్దిక్కులన్
గాకోలంబులు; గుండె ఝల్లుమనుచున్నంగాని యిక్కాటియం
దా కల్లాడిన జాడ లే; దిచట సౌఖ్యం బెంత క్రీడించునో!

Dark clouds swallowed the sky; In the company of ghosts
Owls play; spread to all corners are the crows screaming
Heart is pounding, yet in this burial place no sign of fluttering
Of a single leaf; does happiness ever take a stroll here?

ఇచ్చోట నేసత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోనఁ గఱగిపోయె!
యిచ్చోట; నేభూము లేలు రాజన్యుని యధికారముద్రిక లంతరించె!
యిచ్చోట; నేలేఁత యిల్లాలి నల్లపూసలసౌరు, గంగలోఁ గలసిపోయె!
యిచ్చోట; నెట్టిపే రెన్నికం గనుఁగొన్న చిత్రలేఖకుని కుంచియ నశించె!

The sweet pen of which noble poet laureate here dissolved in hot cinders?
The royals seals of the imperial rulers of which lands perished here?
The beauty of the black beads of which young house wife here lost in waters?
The painting brush of which well-known artist ended here?

ఇది పిశాచులతో నిటాలేక్షణుండు
గజ్జె గదలించి యాడు రంగస్థలంబు;
ఇది మరణదూత తీక్ష్ణమౌ దృష్టు లొలయ
నవనిఁ బాలించు భస్మసింహాసనంబు

This is the stage on which Lord Siva
Shaking his ankle bells dances with demons
This is the throne of ashes from where
Death rules the universe with his sharp looks.

ముదురుతమస్సులో మునిఁగిపోయిన క్రొత్తసమాధిమీదఁ బై
బొదలు మిణుంగురుంబురువు పోలిక వెల్గుచునున్న దివ్వె, ఆ
ముద ముడివోయినన్ సమసిపోవుట లేదది దీప మందుమా?
హృదయముసుమ్మి, నిల్పిచనియె న్గతపుత్రిక, యేయభాగ్యయో!

Immersed in thick darkness over the new tomb
The light is flickering like a glow worm
The oil is gone: it doesn't die. Is it indeed the light of a lamp?
May it be the heart left here by a daughter dead unfortunate !

కవుల కలాలు, గాయకుల కమ్మని కంఠము లీ శ్మశానపుం
గవనులఁ ద్రొక్కి చూచెడి; నొకానొకనాఁ డల కాళిదాస భా
రవుల శరీరముల్ ప్రకృతిరంగమునం దిపు డెంత లేసి రే
ణువు లయి  మృత్తికం కలిసెనోకదా! కుమ్మరివాని సారె పై

How many poet's pens, singer's melodious voices crossed
The doors of this cemetary? Once walked on this world's stage
The bodies of Kalidasa and Bharavi transformed into particles
Mixed up with the clay on the hub of  potter's wheels.

ఆలోకించిన గుండియ ల్గరగు; నాయా పిల్లగోరిలలో
నే లేబుగ్గల సౌరు రూపఱియెనో! యేముద్దు నిద్రించెనో!
యే లీలావతి గర్భగోళమున వహ్ని జ్వాల జీవించునో?
యీలోకంబున వృద్ధిగాదగిన యేయే విద్య లల్లాడునో?

Hearts melt if you see through;  In those baby's tombs
Beauty of whose tender cheeks is lost? what loveliness rests here?
In which woman's womb the burning fire is still going?
Which talents, that should have developed in this world rest here?

ఇట నస్పృశ్యత సంచరించుటకు దావేలేదు; విశ్వంభరా
నటనంబున్ గబళించి గర్భమున విన్యస్తంబు గావించి, యూ
త్కటపుం బెబ్బులితోడ మేకఁనొకప్రక్కన్ జేర్చి జోకొట్టియూ
ఱట గల్పించు నభేదభావమును, ధర్మం బిందు గారాడెడిన్

No room for untouchability to wander here
Swallowing the dance of the unverse and holding at rest inside
A fearsome tiger and a lamb side by side calm and quiet
An idea of non-differnce is the law of nature here.

వాకొనరాని గొప్ప ధనవంతుని నిద్దపుఁ బాలఱాతిగో
రికడఁ బారవేయఁబడి ప్రేలికలం బొరలాడు ప్రేత మే
యాకటి చిచ్చునన్ గుమిలి, యార్చి, గతించిన పేదవాని దో
నోకద! వానికై వగవఁ డొక్కడు; దాఁచదు కాటినేలయున్

Next to the marble tomb of some rich aristocrat
Discarded among rags lies the skelton; to which poor soul
That lost its life suffering with pangs of hunger, doe s it  belong?
No one sheds a tear; The burial place doesn't hide it either.

# 21 సెంచరీ అమెరికాలో మన బాధ్యతలు, ఐడెంటిటీ

శ్రీనివాస్, Rockland

ఇంతకుముందు 1970ల్లో మన ఐడెంటిటీ గురించి, మరోసారి 90లల్లో మన బాధ్యతల గురించి వ్రాశాను. ఇప్పుడు 21వ సెంచరీలో మన పిల్లలంతా అడ్జస్ట్ అయి, మనం సీనియర్ సిటిజన్సు అవుతున్నప్పుడు ఎదుర్కోవల్సిన సమస్యలు, ఆలోచించవలసిన విషయాలు చాలానే కన్పిస్తున్నాయి. వాటిని యిక్కడ ప్రస్తావించి, సరైన మార్గాలు వెదుక్కోవడం ఎంతైనా అవసరం. ముందు మన బాధ్యతలు:

1. Active Parents గా మన బాధ్యతలు:

అ. వాళ్ళకు ధైర్యం, ధీమా, స్వతంత్రత, కల్గించడం, ఆ. అర్థం చేసుకొని వాళ్ళతో మాట్లాడటం, మాట్లాడించడం, ఇ. బాధ్యతలు కల్పించడం, ఈ. సహాయం, సహకారం పొందడం, చివరికి ఉ. వాళ్ళకు స్వేచ్ఛ, వాక్స్వాతంత్ర్యం ఇవ్వడం వగైరాలు.

2. Retired Parents గా మన కర్తవ్యాలు, విధులు:

అ. ఉండడానికి యిల్లు, ఆ. తినడానికి తిండి, సెక్యూరిటీ, ఇ. ఆరోగ్యం, ఉ. పిల్లలతో పొత్తు, చివరికి ఊ. చాదస్తం, పారనాయిడ్ కాకుండా కాలక్షేపం. ఇవన్నీ నిర్వర్తించామా అన్న ప్రశ్నకు సమాధానం చాలాకష్టం. చాలామందిమి చెయ్యలేదు. ఆ భగవంతుడే దారిచూపుతాడని వదిలివేశాం. పెళ్ళాం–పిల్లలతో తప్పులెంచడం, ఇక్కడి పెంపకం బాగులేదని తిట్టడం తప్ప మన ధర్మాలు నెరవేర్చామా? లేదనిపిస్తుంది. ఎందుకంటే పిల్లలముందు ఎప్పుడూ మన దేశాన్నీ, ప్రజల్నీ, పరిస్థితులను నిందించడం, తల్లిదండ్రులు అన్యోన్యత చూపకుండా వాళ్ళముందే అనవసరంగా దెబ్బలాడుకోవడం, తమ స్నేహితులనూ, చుట్టాలనూ, సంఘాలనూ, సంస్కర్తలనూ వెనుకనుండి నిందించడం, ఈ దేశంలో వుంటూ, వాళ్ల ఉద్యోగాలను మనం తీసుకొని వాళ్ళతో సరిసమానంగా ఆర్జిస్తూ, వాళ్లనే తిట్టడం, ఇంట్లో వాళ్ళు ఎదురుసమాధానం చెబితే విసుక్కోవడం, చీదరించడం – ఇవీ మన పిల్లలకు ఋజుమార్గం చూపడానికి బదులు వాళ్ళకు మన మీద గౌరవం కాకుండా అసహ్యత కలిగించడం జరుగుతున్నది. అందుకే ఇవి నిషిద్ధం.

కనుక మన కర్తవ్యాలు సీనియర్‌గా చాలానే వున్నాయి. మొదటిది మనకో మార్గం చూసుకోవడం, తరువాత వాళ్ళకోమార్గం చూపడం! ఇక్కడ మనంపడ్డ కష్టాలు, గొప్పలూ చెప్పుకునేరోజులు పోయాయి. ఇప్పుడు మన కర్తవ్యం మన పిల్లలకు భావిపౌరులుగా బ్రతుకుతెరువులు – వాటి మార్గాలు, ఈ సమాజంలో ఓ వ్యక్తిగా పరిణమించాలంటే కావల్సిన సామగ్రి, చేయవలసిన పనులు, ఓ మార్గం చూపడం మన విధి. అంతేకాని, ఇండియా పిల్లలు వేరు, మాకాలంలో యిలాగా అని వూకదంపుడు ఉపన్యాసాలు అనవసరం. అవివేకం. పిల్లలను అమెరికన్ సొసైటీలో రాజకీయంగా, సాంఘికంగా కలిసిపోయే మార్గాలు, మన తెలుగువారసత్వం(హెరిటేజ్) మరచిపోనీయకుండా చూపడం మంచిది. ఈ మధ్య మాయింటి పార్టీలో ఓ చిన్నపిల్ల నన్నడిగింది, తెలుగు వారసత్వం అంటే ఏమిటని? ఇంట్లో తెలుగుతిండి తినడం, వీకెండ్ ఫంక్షన్స్, అమెరికన్ ప్రపంచపు డేటింగ్స్, ప్రామ్స్, మగ ఫ్రెండ్స్ నుండి ఆపుచేయడం, వాళ్ళు ధిక్కరిస్తే మాటలు మానేయడం అని తనే చెప్పింది... దీనికి పరిష్కృతి ఏమిటంటే, వాళ్ళతో కొంతకాలం గడపడం, వాళ్ళకు స్వతంత్రతనిచ్చి, వాళ్ళ అభిప్రాయాలు తెలుసుకొని, మన సాంప్రదాయాలను గురించి వివరించి చెప్పడం వంటి పనులు మనం చాలామందిమి చేయలేకపోతున్నాం. ఎందుకని? ఆలోచించాల్సిందే. చదువు సంధ్యలు, హోమ్‌వర్క్ ధ్యాస తప్ప మరేదీలేక నూతిలోని కప్పల్లా ఈ దేశంలో పెరుగుతున్నారన్నమాట.

2. రెండోది, మనం నైతిక, ఆధ్యాత్మిక విలువలను గురించి మన పిల్లలముందు చెప్పుకుంటాం కానీ, వాటిని మనం ఆచరణలో పెట్టం. నిజానికి ఈ దేశంలో మనందరి విలువలు ఒక్కటే, డబ్బు, భౌతికవాదం. ఇక్కడివాళ్లు (అత్యధికులు) వారానికోసారి విధిగా చర్చికని వెళ్తారు పిల్లలతో సహా. మన ఎదిగిన పిల్లల్ని దేవాలయాలలోగానీ, సాంఘిక సమావేశాలలో చూడం! అదేగాక చిన్నప్పటినుండి భోజనాల దగ్గర తినేదానికి ముందు దేవున్ని ప్రార్థించడంలాంటివి కూడా చేస్తారు. అందువల్లే ఆ పిల్లలు కూడా క్రమబద్ధంగా వాటిని పాటిస్తూంటారు. మరి మనకు కూడా ఆ ప్రార్థనలు అన్నీ ఉన్నా మనం పాటించం. మన పిల్లలకు నేర్పం. అందుకనే వారికి అర్థంకాక, సందిగ్ధావస్థలోపడి రారు. మనం పాటించి చూపుతే వాళ్లు తప్పక అర్థం చేసుకుంటారు.

3. మూడోది: దైనికప్రక్రియ దృక్పథంలో మన పిల్లలు, ఇక్కడివాళ్ళు మనకన్నా చాలా మేలు! జీవితం ఎలా భోగించాలో, ఎప్పుడూ నిశ్చయాత్మక ఆలోచనపరులుగా, అందరినీ విశ్వసించే పౌరులుగా తీర్చిదిద్దాలో ఆలోచించి, షికారులు వాటితో గడిపేస్తారు. అదీ ఒకందుకు మంచిదే. మనలా ముందొచ్చే దు:ఖాలను ఊహించుకుని ఎవరినీ నమ్మక, మనవాళ్లతో తప్ప పొరుగువారితో తప్ప కలియక, వ్యతిరేకత, సంశయాత్మకతలతో బ్రతికేకంటే అదేమేలేమో!

4. నాలుగవది: సాంఘికంగా మనం ఇంకా మన ఇరుగుపొరుగులతో కలవడానికి, వారిని మన సమావేశాలకు పిలవడంలాంటిది చేయడంలేదు. మనపిల్లలు వీటిని మార్చవచ్చు.

5. ఇక పిల్లల పెళ్ళివిషయాలు: ఏం చేయాలన్నది ఎప్పుడూ సమస్యే. అదృష్టం బాగుండి వాళ్ళు మనల్ని కుదిర్చిపెట్టమంటే చూసిపెట్టడం, లేదా వారే ఎవరినన్నా ఎంపికచేసుకుంటే దీవించి ఊరుకోవడంకంటే చేసేదేమీలేదు. అంతేకానీ, బలవంతపెట్టి చేస్తే మొదటికేమోసం రావచ్చు. కొన్ని సందర్భాలలో ఇండియాలోని పిల్లలకు ఇక్కడివాళ్లమీద ఒక అ(దుర)భిప్రాయం ఏర్పడిపోయింది. ఇక్కడివాళ్ళ ఆలోచనలు, స్వతంత్రత, స్వచ్ఛంద భావప్రకటనలు అర్థంకాక అపార్థాలు చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

6. తరువాత మనం పెళ్ళయిన మనపిల్లలతో ఎలా మెలగలనేది, ఎలా ప్రవరించాలనేది మరోసమస్య. వాళ్ళతో, ముఖ్యంగా వాళ్ళ భాగస్వాములతో, పరస్పరసంభాషణాపథం ఏర్పరచుకున్నారా? మనసలహాలు వాళ్ళకంతగా రుచించవు. అందుకని అనవసరంగా సలహాలనిచ్చి రెచ్చగొట్టడంకన్నా ఊరుకోవడం మేలేమో! ముమ్ముందు 21వ శతాబ్దంలో విడిపోవడాలు, విడాకులు, మళ్లీపెళ్ళిచేసుకోవడం లాంటివి ఎక్కువగా ఉండవచ్చు. వాటిని వింతలుగా చూడకుండా సిద్ధపడాల్సివస్తుంది.

7. ఇక మనుమల, మనుమరాండ్ర పెంపకంలో మన బాధ్యతలు: చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయంలో వాళ్ళ దృక్పథాలు వేరుగా ఉంటాయి. వాళ్ళు పిల్లలకిచ్చే ప్రాముఖ్యత, చూపే ఆప్యాయత, మమకారాలకు సరిహద్దులుండవు. పిల్లల ఆడింది ఆట పాడింది పాట వ్యవహారం చూడలేక ఏమన్నా అంటే వారికి కోపమొచ్చి పూర్తిగా రాకుండాపోవచ్చు. మనల్ని పిలవకపోవచ్చు. కాబట్టి జాగ్రత్త!

8. మనం వాళ్ళిల్లో నివసించడం అన్నది ఈ దేశంలో వింత కనుక, మన పిల్లలు కూడా ఈ దేశస్థులేగనుక కలలోకూడా ఈ భావాలు పెట్టుకోవడానికి వీలులేదు. దగ్గరలో యిల్లు చూసుకుని చిన్నచిన్న పండుగలకు రాకపోకలు పెట్టుకొని, అడుగుతే, అవసరమవుతే బేబీసిట్టరు పనులు చేసిపెట్టడం మంచిది.

9. ఇక దేవాలయాలు కట్టాం కదా! అక్కడ పుణ్యం పురుషార్థం అనుకుంటే మంచిది. ఈ మన అమెరికా దేవాలయాలు మన ఆగమ శాస్త్రప్రకారంగా కట్టడం గాని, నడపడంగాని చేయడంలేదు. అర్చనలు వ్యక్తిగతంగా అన్నివేళలాచేయడం, పూజలకు ధరలు నిర్ణయించడం, దేవాలయ అర్చకుడు, సమాజ అర్చకుడు ఒకరే కావడం, దేవాలయాలలో ఒక్క దైవాత్మకంగా గాక సాంఘిక, సాంస్కృతిక రంగాలు గావడం కొందరికి నచ్చకపోవచ్చు. కానీ, ఒకరకమైన నిర్ణీతంగా మన దైనిక కార్యకలాపాలను ఏర్పరచుకుంటే పరవాలేదు. సర్దుకపోవచ్చు.

10. పోనీ ఇండియావెళ్లి ఈ డబ్బుతో సుఖంగా ఉందామా అనుకుంటే అదికూడా మిథ్యేనేమో! మనం కాళ్ళూ చేతులూ ఆడినప్పుడు అందరూ చూపించిన ఆదరణా, ఆప్యాయతా, మంచం దిగలేని పరిస్థితి ఏర్పడితే ఉంటాయా అన్నది సంశయం. అక్కడి వ్యవహారాలలోనూ, వాతావరణం, పరిసరాలు సహించే ధైర్యం ఉన్నవాళ్ళకూ, చుట్టపక్కాలున్నవార్కి ఇక్కడి రిటైర్‌మెంట్ హోమ్‌లకన్నా అక్కడ ఉండడం బాగుంటుందేమో!

11. ఆఖరుగా ఒంటరిగా ఉండకుండా, ఏవో పనులు కలిపించుకుని, బిజీగా పెట్టుకుని, ఓపిక ఉంటే సీనియర్ తెలుగు అమెరికన్స్ అందరూ సంవత్సరానికొక్కమారు కలుసుకొని బాగోగులు చెప్పుకుంటూ నివసించడం నేర్చుకోవాలి.

ఇలా ఘాటుగా నా అభిప్రాయాలు వెలిబుచ్చి ఎవరిమనసుకైనా బాధ కలిగిస్తే క్షమించండి. నమస్తే!! *****


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**


## నవమానవ ప్రపంచం

అదేనా శిఖరం? అదేకదా మన గమ్యం!
దిక్కులు సరిహద్దులైన నవమానవ ప్రపంచం
చేయిచేయి పట్టిచేరుకునే దీక్షబట్టి
రండీ! నడవండి. పట్టుసడలనీకండి. ।అదేనా।

కొండకోన అదురా! ఎండ వాన బెదురా?
పదేపదే తిరగబడే నదీనదాలెదురా?
గిరులూ తరులా! విశాల విశ్వానికి సరిహద్దులు
చెరిపేదాం, కలిపేదాం, తూర్పూపడమర దిక్కులు।అదేనా।

సంకల్పం బలమైతే సవాళ్ళొక లెక్కా?
స్థిరచిత్తం మనదైతే తుఫానులే చిక్కా?
కులమూ మతమేనా హృదయానికి హద్దులు
అవరోధాలెన్నైనా అధిగమించి తీరుదాం. ।అదేనా।

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*


Full Color • High Quality • Budget Based

**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*




**ACCU-PRINTS, Inc.**
**(609) 627-2228**

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# కీడెంచి మేలెంచరా అంటే.....

'శశి', NJ

ఆలోచిస్తూ పిల్లల బట్టలు సర్దుతూంది శారద. ఈ వీకెండు సత్యనారాయణ పూజకు పిలిచారు రావుగారు. పూజే కాబట్టి ఆయన వద్దనరు. వున్న నాలిగింటిలో ఏ చీర కట్టుకు వెళ్ళాలా అనుకుంటున్నది. ఆ నాలుగు చీరెల్లో ఒక్క దానిలో ఎన్ని పోసలు వున్నాయో తెలుసు ఆవిడకు. అంతకాలమయింది అవి కొని. కావా లంటే ఆవిడ మనసు పడ్డ ఎంత ఖరీదైన చీరైనా, ఎన్ని చీరలయినా కొనగల తాహతు వుంది భర్త కృష్ణమూర్తికి, కాని కొనడు.

కృష్ణమూర్తి జీవితంలో ఎంతో కష్టపడి పైకి వచ్చాడు అనేకంటే, అత్తగారు కష్టపడ్డారు అంటే సబబుగా వుంటుందేమో. కృష్ణమూర్తి తాతలు, తండ్రి ఒకప్పుడు జమీందారీ లెవెల్లో బ్రతికినవారట. మామ గారు చాలా బోళా మనిషి, నెమ్మదస్తుడూనట. వ్యాపారాలూ, అవీ ముందు స్నేహితుడు, తరువాత దూరపు చుట్టరికం కలిసిన ఒక దాయాది చేతిలో పెట్టారు. పవర్ ఆఫ్ అటర్నీ యిస్తున్నాను అనుకున్నారే కాని ఆస్తులు నెమ్మదిగా అతని పేరున ట్రాన్సఫర్ చేయించుకుంటున్నాడని తెలియలేదు. చివరకు పెద్దబావగారితో యింకో బిజినెస్ స్టార్టు చేద్దామని కొంత ఆస్థి అమ్మాలనుకున్నప్పుడు కాని అసలు సంగతి బయట పడలేదు, ఆ వ్యాపారాలు, సినిమాహాలు అవీ తనవు కావు యిక అని.

తిండికి బట్టకు లోటులేని జీవితాలు కాబట్టి వ్యాపారంలో మిగి లిన డబ్బు చాలామటుకు బంగారం మీద పెట్టేవాళ్ళు. అత్తగారికి నగలు బాగానే చేయించేవారు. సరే బంగారం అమ్మి ఏదైనా క్రొత్తగా బిజినెస్ మొదలు పెడదామనుకున్నారు. తీరా కాసులపేర్లు, వడ్డా ణాలు, చంద్రహారాలు యిలాంటి పెద్దనగలు తీసుకువెళ్ళి అడిగే సరికి అప్పుడు బయటపడింది అసలు మోసం. లోపల ఇనుము పెట్టి పైన బంగారం పూత వేశాడట కంసాలి. ఈ ఎదురు దెబ్బలకు తట్టుకోలేని మామగారు కొద్ది రోజులకే గుండెనొప్పి దానితోపాటు పక్షవాతంవచ్చి మంచానపడ్డారు. కాలు, చెయ్యి పడిన తండ్రికి నలుగురు మనుషులు మోసుకు రావడం చూచిన తల్లి ఘొల్లుమని ఏడవటం కృష్ణమూర్తి ఎప్పటికీ మర్చిపోడు.

ఆతరువాత నుండి సంసారం భాధ్యత తల్లిమీద పడింది. తల దాచుకోవటానికి తాతలనాటి మండువా లోగిలి తప్ప వేరే ఏమిలేవు. తనకు వచ్చిన విద్య ఒకటే, వంటచేయటం. అదే వృత్తిగా మార్చుకొని ఉద్యోగాలు చేసుకునేవాళ్ళకు, పండుగలకు కావలసినవాళ్ళకు వంటలు, పిండివంటలుచేస్తూ కుటుంబ భారాన్ని ఈడ్చ సాగారు. తల్లికున్న ధైర్యం తండ్రికి లేదు. ఆ జబ్బుల నుండి ఆయన కోలుకోలేదు. అసలు జబ్బు కంటే, వున్న వూళ్ళో పూలు అమ్మిన చోట కట్టెలు అమ్ముకొని బ్రతకాల్సిన రోజు వచ్చింది అనే మనోవ్యాధి ఆయన్ను ఎక్కువ బాధించేది. తను వుండి చేసేది ఏంలేదు, దానికి నేను భారం ఎందుకు అనుకున్నారో ఏమో కొద్ది కాలానికే ఆయన కాలం చేశారు. ఆయన వున్నంత కాలం కృష్ణమూర్తికి చెప్పింది ఒకటే. జీవితంలో మోసాలు ఎన్నోరకాలు అని, ఎప్పుడూ ఎవర్ని నమ్మకూ అని, అదీ డబ్బు విషయంలో.

* * * * * * * * * * * * *

కృష్ణమూర్తి చదువుకుంటూనే తల్లికి వీలైనంత వరకూ సాయం చేస్తుండేవాడు. బజారుకు వెళ్ళిసరుకులు తేవటం, తల్లి చేసినవి ఎవరివి వాళ్ళకు యిచ్చి రావటం నుండీ అప్పడాలు వత్తడం, చక్కిలాలు చేయటం వరకూ తల్లి దగ్గఱ కూర్చుని సాయం చేసేవాడు. తరచూ అతనికి, చెల్లికి తల్లి జాగ్రత్తలు చెబుతూవుండేది. డబ్బు సంపాదిం చగానే సరికాదని, దాన్ని నిలబెట్టు కోవటం ముఖ్యమని, రేపనేరోజు ఎలా వుంటుందో తెలియదు – వున్నప్పుడు విచ్చల విడిగా ఖర్చు చేసుకుంటూ, దానధర్మాలు చేసుకుంటూ పోతే తరువాత తన మీదా ధారపడిన వాళ్ళా అడుక్కు తినవలసి వస్తుందనీ యిలా. ముందు వికటిస్తే విషమవుతుందన్నట్లు అదే కృష్ణమూర్తిలో ఒక ఫోబియా అయికూర్చుంది. కాలేజీకి వెళ్ళినప్పుడు కూడా తన చదువేదో తను చదువుకోమని, స్నేహితులతో కలసి ఎక్కువగా తిరగవద్దని, డబ్బులు ఎక్కువగా ఖర్చు పెట్టవద్దని తల్లి చాలా జాగ్రత్తలు చెప్పింది. కృష్ణమూర్తిది తండ్రి స్వభావం. మొహమాటస్తుడు, గబుక్కున ఎవరినీ కాదనలేడు. అందుకని ఎక్కడ ఎవరి మాటకు లొంగవలసి వస్తుందనోనని ఎవరితోను కలవకుండా వంటరిగా వుండేవాడు. కాలేజీకి వెళ్ళిన కుర్రవాడికి ఏమి ఖర్చులు వుంటాయోనని, అవసరానికి మించి తల్లి పదీ పరకా ఎక్కువ పంపిస్తే అంత, అంతకు మరి కొంత మిగిల్చి తిరిగి తీసుక వచ్చి తల్లికిస్తుండేవాడు.

మొత్తానికి పుస్తకాలు తప్ప వేరే ధ్యాస లేని కృష్ణమూర్తి కాలేజీ లైఫు ఏమీ ఎంజాయ్ చేయకుండానే ఫార్మసీలో యూనివర్సిటీ ఫస్టు వచ్చి గోల్డుమెడలు సంపాదించాడు. ఆ గోల్డుమెడలు తీసుక వచ్చి ఆనందంగా తల్లి చేతిలో పెట్టిన కృష్ణమూర్తి మొదటిగా తల్లినడిగిన ప్రశ్న 'అమ్మా యిది నిజంగా గోల్డేనంటావా?' అని. 'ఫోరా భడవా' అంటూ తలమీద మొట్టింది తల్లి.

* * * * * * * * * * * *

కృష్ణమూర్తికి మెడికల్ రిప్రజెంటెటివ్ జాబు వచ్చింది. రోజులు మారాయి. చెల్లి పెళ్ళి జరిగింది. తన పెళ్ళి జరిగింది. మనిషి ఎదుగుతున్న కొద్దీ కృష్ణమూర్తిలో జాగ్రత్త అధికం కాసాగింది. అది అనుమానభూతంగా కాడా మారసాగింది. ఒక్క డబ్బే కాదు కృష్ణ మూర్తి దేన్నీ నమ్మడు. పెళ్ళిన మూడో రోజున బావమరిది సినిమా టిక్కెట్లు తెచ్చాడు. మీరు, అక్కా సినిమాకు వెళ్ళమని. వెళ్ళేటప్పుడు దారిలో అడిగాడు కృష్ణమూర్తి నీ నగలు ఒకసారి యిలా యిస్తావా అని. ఆశ్చర్యంగా చూస్తూ తీసి అతని చేతిలో పెట్టింది. ఆఖరకు సూత్రాలతో సహా తీసుకొని బంగారం షాపులోకి వెళ్ళి గీటుపెట్టించి బయటకు తృప్తిగా వచ్చాడు. అది చూసిన శారదకు కళ్ళనీళ్ళపర్యం తమయింది. యింటికి వచ్చి తల్లితండ్రుల దగ్గర భోరున ఏడ్చింది. మనం అంత మోసగాళ్ళగా కనిపిస్తామా అని. అప్పుడు చెప్పాడు తండ్రి తనకు, వాళ్ళ పూర్వ స్థితిగతులు, ఏమయిందీ అంతానూ. అది చెబుతూ 'చూడమ్మా వాళ్ళు జీవితంలో దెబ్బతిన్నవాళ్ళు, అబ్బాయి మంచివాడు, జాగ్రత్త పరుడని ముందే విన్నాను. కాని యింత అతి జాగ్రత్తపరుడనుకోలేదు. అయినా యిదీ నీ మంచికే. మీ మామగారిలా అబ్బాయి ఎవరి చేతిలో మోసపోడులే' అన్నారు.

పెళ్ళయిన రెండేళ్ళకు అమెరికా వెళ్ళే అవకాశం వచ్చింది కృష్ణ మూర్తికి. ఫ్రెండ్సు అందరితో పాటు అప్లికేషన్ను పెట్టాడు, అవ కాశమయితే వచ్చింది కాని, ముందు అక్కడికి వెళ్ళేందుకు చాలా సంకోచించాడు. బాధలు పడాలో ఏం చేయాలో అని ససేమిరా వెళ్ళను అన్నాడు. మామగారు అందరి ముందు అక్కడకు వెళ్ళిన యిద్దరు ముగ్గురి దృష్టాంతాలూ వాళ్ళు ఇండియాలో ఎలా ఆస్తులుకొంటున్నదీ చెప్పగా, చెప్పగా తల్లి మంకుపట్టు వల్లనయితేనేమి బయలుదేరాడు.

అప్పటికే ఒక కూతురు. తల్లి పేరు కలిసి వచ్చేలా శాంతి అని

పేరు పెట్టాడు. అమెరికా వెళ్ళిన సంవత్సరానికి రెండవ కూతురు పుట్టింది. అత్తగారి పేరు లలితమ్మ అవటం వల్ల లత అని పేరు పెట్టారు. కూతురు పుట్టిన రెండు సంవత్సరాలకు యిండియా వెళ్ళటం వెళ్ళటం మళ్ళా యిప్పటి వరకూ యిండియా వెళ్ళ లేదు. డబ్బు లేక కాదు. సహజంగా కష్టజీవి అయిన కృష్ణమూర్తి ఫలాని ఫర్మాసూటికల్ కంపెనీలో ఫార్మసిస్టుగా జాయిను అయి అంచెలంచెలుగా పైకి వచ్చి అడ్మినిస్ట్రేటివ్ లెవెల్లో వున్నాడు. యిండియా వెళ్తానంటే సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో ఒక మారు వెళ్ళి రాగలడు. కాని ఆయనెక్కడో విన్నారు. ట్రావెల్ ఏజంట్లు ఫేక్ టికెట్సు యిచ్చి మోసం చేస్తారని. అదిగో అప్పటి నుండీ అనుమానం. ఏడెనిమిదివేలు పోసి కొన్న టిక్కెట్లు ఫేక్‌వి అయిపోతేనో అని. రెండోది ఎయిర్‌లైన్సు అంటే భయం. ఈ మధ్య తరచూ జరుగుతున్న ఏక్సిడెంట్సు, హైజాకులు విని తాము ఎక్కిన విమానానికి ఏదో అవుతుందేమోనని అనుమానం.

ఒక్కోసారి అతని విపరీత ధోరణికి నవ్వాలో, ఏడవాలో అర్థం అయ్యేది కాదు. మొదట్లో పాప పుట్టినప్పుడు, వెడ్డింగ్ యానివర్సరీ యిలా ఒకటి రెండింటికి బంగారం షాపులకి తీసుక వెళ్ళాడు కొనటా నికి. అక్కడ షాపు వాళ్ళకి యక్ష ప్రశ్నలతో వేధించేవాడు. అది ఎన్ని కారెట్లు, ఎక్కడ తయారయింది, గ్యారంటీ ఏమిటి యిలా అంటూ తీరా చివరకు నాకు ఎందుకో వాడి మాటలు నమ్మబుద్ధికావటం లేదు, నీకు డబ్బు యిచ్చేస్తాలే అనేవాడు. అలాగే చీరలు కొనాలంటే జరీ మంచిదో కాదో, మంచి పట్టు అవునో కాదో అనే అనుమా నంతో ఏనాడూ మంచి చీరలుకొనలేదు. ఏదో ఒక చీరలే, ఒళ్ళు కప్పుకోవడానికి అన్నట్లు కొనేవాడు. సరే అతను తనకూ పిల్లలకూ యిచ్చిన డబ్బంతా వుంచుకొని ఎప్పుడో యిండియా వెళ్ళినప్పుడు మనసు తీరా నగలు, చీరెలు కొనుక్కుందాం అనుకుంది. కాని అది కాడా అడియాసే అయింది. ఆ మధ్యనెప్పుడో టి.వి.లో కౌంటర్‌ఫీట్ బిల్సు గురించి చెప్పారు. అది చూచి గుండె ఝల్లుమంది. యింతవ రకూ అమెరికాలో కూడా యిటువంటి బిల్స్ వుంటాయని తెలియని కృష్ణమూర్తికి. మరుసటి రోజే శారద దగ్గఱ వున్న డబ్బు తీసుకొని వెళ్ళి గోల్డు బాండ్సు, కాయిన్సు కొని తీసుకవచ్చాడు.

సరే యిండియా వెళ్ళినప్పుడు అవి మార్పించి ఏమయినా చేయించు కుంటాను అంటే, వీల్లేదు వాళ్ళు రాగి కలిపేస్తారు బంగారం మట్టి అయిపోతుంది అంటాడు. ఆ బంగారం చూచుకొని ఏం చేయాలో అర్థం అయ్యేది కాదు. ఒక్కసారి అతనితో బ్యాంకుకి, షాపులకి వెళ్ళాలంటే చచ్చే సిగ్గుగా వుంటుంది. వాళ్ళు యిచ్చిన బిల్సు లైటులో పెట్టి చూడటం (ఏదో స్ట్రిప్పు వుంటుందట నిజంది అయితే) లేకపోతే పేపరు మీద రబ్ చేసి చూస్తాడు నోటును రంగు అంటుతుందేమోనని.

శారదకు అత్యాశ లేదు. మొదట్లో ఒకటి రెండు యిండియన్ ఫంక్షన్స్‌కు, పార్టీలకు వెళ్ళారు. తమకంటే ముందే ఈ కంట్రీకి వచ్చిన వాళ్ళు వేసుకునే నగలు, చీరెలు అవీ చూసి పోనీలే ఏదో నాలుగు రోజులు వుండి యిలాంటివన్నీ సమకూర్చుకుని మన దేశం పోదాం అనుకునేది. బెంగతో వుండే శారద. అదిగో అప్పుడే ఆమెకు వాటిమీద మనసు పుట్టింది.

ఫంక్షన్సుకు అదీ వెళ్ళినప్పుడు వాళ్ళు అసోషియేషన్సు వాటికి అడిగే డొనేషన్సు అవీ చూసి ఏదో కేవలం వాళ్ళ డబ్బు గురించే పిలుస్తారు అన్నట్లు పార్టీలు, ఫంక్షన్సు తగ్గించేశాడు. దానాదీనా జరి గిందేమిటంటే శారద జీవితంలో (త్వరలో శారదమ్మను కూడా అవుతాను అనుకుంటుంది.) యిక్కడకు వచ్చిన మొదట్లో జీవితానికి యిప్పటికి ఏమి తేడా లేదు. పెళ్ళిలో పెట్టిన నగలు, పట్టు చీరలు, యిక్కడకు వచ్చిన మొదట్లో అయిన యిద్దరు ముగ్గురు ఫ్రెండ్సు తప్ప యిక ఏ విధమైన మార్పు లేదు. రాను రాను ఆమెలో నిరాశ నిస్పృహ, అప్పుడప్పుడు విసుగు జనిస్తున్నాయి. ఈ జీవితం మీద చెప్పొద్దూ అప్పుడప్పుడు ఆయన్ను చూస్తే కోపం కూడా వస్తుంది.

అంగట్లో అన్నీ వుండి అన్నట్లు అనుభవించలేని జీవితం అయింది. అనుకునేది తన దగ్గఱ వుండే బంగారాన్ని చూసి అయినా యిప్పుడు సమస్య తనకంటే పిల్లలది, అమ్మా, నాన్నా, అత్తగారిది అయి కూర్చుంది. పిల్లలు పెద్దవాళ్ళు అయారు. వాళ్ళ తండ్రి కట్టడికి, అతి జాగ్రత్తలకు అసంతృప్తి కనబరుస్తున్నారు. పెద్దయితే ఎవరి జీవిత సమస్యలు వారికుంటాయి. వాళ్ళ అచ్చటా, ముచ్చట తీర్చ గలిగే శక్తివుండి కూడా ఏమి చేయలేక పోతున్నామే అని తన బాధ.

యిక యిండియాలో ఆ ముసలి ప్రాణాలు తమందర్నీ చూడా లని కొట్టుకులాడుతున్నాయి. కృష్ణమూర్తి, తనూ తరచూ ఫోనులో మాట్లాడుతుంటారు. అతనికీ తల్లిని చూడాలని ఎంతగానో వుంది. అత్త గారు కూడా ఒకసారి వచ్చిపొండి అంటారు. ఈయనకు వెళ్ళడానికి లేనిపోని భయాలు. తల్లితో మాట్లాడిన రోజంతా అన్యమనస్కరంగా గుడ్ల నీరు కుక్కుకుంటూ వుంటారు. తను ఏదో టార్గెటు పెట్టుకు న్నాడు. అది రీచవగానే ఒకేసారి ఏకంగా వెళ్ళి పోదాము అంటాడు.

* * * * * * * * * * * *

కృష్ణమూర్తి క్యాంపుకి వెళ్ళాడు. నాలుగు రోజుల వరకూ రాడు. పిల్లలు ఈ రోజు యింట్లోనే వున్నారు. అందుకని హౌసు క్లీనింగు మొదలు పెట్టారు, తల్లీ కూతుళ్ళు. యింతలో కారు సౌండు వినిపించి కిటికీలో నుండి చూసింది.

యిదేమిటి ఈయన తిరిగి వస్తున్నారు, క్యాంపు కేన్సిలు అయిం దేమో అనుకుంది. ఎదురు వెళ్ళబోయిన శారదకు ఫ్లాష్‌లా తట్టింది. పిల్లల్ని పిలిచి తనాలోచన టూకీగా చెప్పి ఫాలో అవమంది.

యింతలో కారులో నుండి సూటుకేసు తీసుకొనివచ్చిన కృష్ణమూర్తి డోరుబెల్ రింగ్ చేశాడు. తలుపు సాంతం తీయకుండా చెయినులో నుండి చూస్తూ 'ఎవరూ' అని అడగబోయి ఆగిపోయింది శారద ఆశ్చర్యంగా చూస్తూ. 'తలుపు తీయి శారదా నేనే' అనన్నాడు. 'అదేవిటీ ఆయన కేంపుకు వెళ్ళారు. వెళ్ళక పోయి వుంటే ఆఫీసు నుండి కాల్ చేసేవాళ్ళు మీరెవరో మారు వేషంలో వచ్చారేమో' అంది. 'కాదే బాబూ నేనే అమ్మాయి శాంత, లత' అని పిలిచాడు. యింతలో పిల్లలు రానే వచ్చారు. శారద వెంటనే 'చూడండి పాపం ఈయనెవరో మీ నాన్నను అంటున్నారు, మీ నాన్నగారు కేంపుకు వెళ్ళారు కదా' అంది. 'అవును మమ్మీ డోంట్ ఓపెన్ ది డోర్ యిప్పుడే కదా టి.వి.లో చూశాము కొంతమంది డిస్‌గైస్‌లో వచ్చి చీట్ చేస్తున్నారని.' అంది లత భయంగా చూస్తూ.

కృష్ణమూర్తి తనకు గాని పిచ్చి పట్టలేదు కదా అనుకున్నాడు. 'మీ టి.వి. తగలెయ్యా! నేనేనమ్మా కావాలంటే నేనో విషయం చెప్పనా' అంటూ వాళ్ళ ముచ్చట్లు ఏవో కొన్ని చెప్పాడు. శారద తను మొదటిసారి వెళ్ళిన సినిమా పేరు అప్పుడు జరిగిన సంఘటన చెప్పాడు. అయినా వాళ్ళ డోరు ఓపెన్ చేయరే?' యివన్నీ తెలుసుకునే వస్తారు దొంగలు, సారీ' అంటూ తలుపు మూసేసారు.

చలిలో గడ్డ కట్టుకుపోతూ అలాగే నిలబడ్డాడు. శారదకు జాలి వేసింది. 'యిక చాల్లే శాంతి' అంటూ వెళ్ళి డోర్ ఓపెన్ చేసింది. అదీ చెయిన్ వుంచే. 'చూడండి మీరు మీరు అవునో కాదో తెలియదు. నాలుగయిదు రోజుల్లో ఆయన వస్తారు. అంతవరకూ క్రింద బేస్‌మెంటులో వుండండి. అటు గరాజ్ నుండి డోరు వుంది.

దయచేసి లోపలకు వచ్చే ప్రయత్నం చేయకండి సెక్యూరిటీ అలారమ్ ఆన్ చేసివుంచాను.' అంది.

బ్రతుకు జీవుడా అనుకుంటూ లోపలకు వెళ్ళాడు సూటుకేసు తీసుకొని. అప్పటికే అక్కడ ప్లేటులో ఫుడ్ వుంది. పిల్లలెవరూ లేరు. బేస్‌మెంటు నుండి పైకి వెళ్ళే డోరు తీయబోయి ఆగిపోయాడు, తాళాలు వుండి కూడా తనింట్లోకి తను వెళ్ళ లేక. నిజంగానే పోలీసులు వస్తారేమో నానా రభసా అవుతుంది అనుకుని.

ఆరోజంతా చాలా కష్టంగా గడిచింది. బేస్‌మెంట్‌లోకి టి.వి. కావాలి అనుకున్నాడు. అంతలోనే కోపం వచ్చింది. ఈ టి.వి. వల్లే కదా తన భార్య తనను కాదు అంటున్నది అని.

ఉదయం ఆఫీసుకు వెళ్ళే ముందు మళ్ళీ ట్రై చేసాడు వాళ్ళను కన్విన్సు చేసేదానికి, కాదు పొమ్మన్నారు. సాయంత్రం తిరిగి వచ్చిన తరువాత కూడా యిదే వరుస. పోనీ ఆఫీసుకు ఫోనుచేతేసి కనుక్కోమంటే ఆయన్ను చెక్ చేసినట్లు వుంటుంది వారు వూర్లో లేనప్పుడు ఆఫీసుకు ఫోను చేసే అలవాటు లేదు అంటుంది.

* * * * * * * * * * *

'శారదా పిల్లల్ని, నిన్నూ బయటకు తీసుకెళ్తాను ఈ రోజు ఈవెనింగు నువ్వు ఏవో నగలు, బట్టలు కావాలన్నావు కదా తీసుకొందువుగాని' అన్నాడు. మరుసటి రోజు ఉదయం. అయినా వాళ్ళు నమ్మలేదు. ఏదో విధంగా మమ్మల్ని ట్రిక్ చేయాలని చూస్తున్నావా? అంటారు. హౌస్ కన్‌ఫైన్‌మెంట్, తన భార్యా బిడ్డలే తనను కాదంటున్నారు అన్న బాధలో జీవితం మహా దుర్భరంగా వుంది కృష్ణమూర్తికి. ఈ రెండు మూడు రోజుల్లో. యిల్లే లోకంగా బయట ప్రపంచంతో సంబంధం లేకుండా గడిపాడు ఇన్నాళ్ళు. ఫ్రెండ్సు ఎవరితో కూడా అంత చనువు లేదు తనకు. అందరితో అంటీ ముట్టనట్లే వుంటాడు. పోని వాళ్ళకు తన బాధ చెప్పుకుని శారదకు చెప్పించుదామంటే. అదీ కాక వాళ్ళు ఏమయినా అనుకుంటారని సిగ్గు.

మూడో రోజు ఈవెనింగ్ మళ్ళా శారద ఎప్పటి నుండో మోజు పడ్డ నగలు బట్టలు, పిల్లలకు తనకి తీసుక వచ్చాడు. అయినా వాళ్ళు నమ్మ లేదు.

మరుసటి రోజు మళ్ళా డోర్ బెల్ మ్రోగింది. శాంతి డోరి తీసింది. 'అమ్మా శాంతి మీ అమ్మేది? యిలా పిలు. చూడు యిండియాకు టిక్కట్సు తీసుకువచ్చాను. మనందరం యిండియా వెళ్దాం తాతా అమ్మమ్మల్ని చూసేదానికి, అమ్మకు చెప్పు' అన్నాడు. అతని ముఖం పీక్కు పోయి ఏడుపొక్కటే తక్కువన్నట్లుంది.

తలుపు సందులో నుండే టిక్కట్లు తీసుకొని అటూ యిటూ తిరగేసి చూచి 'అమ్మా యివి నిజం ఎయిర్‌లైన్ టిక్కెట్సే. మన డాడీ కాకపోతే మనని గురించి ఎందుకు యింత స్పెండ్ చేస్తారు? పోని ఒక్కసారి లోపలకు రానిద్దాము యింతలో నేను ఎయిర్‌లైన్స్‌కి కాల్ చేస్తాను' అంది. 'సరే' నంది శారద.

తన యింట్లోకే స్వర్గంలోకి అడుగు పెడుతున్నట్లు కలలోలా నడచి వచ్చాడు కృష్ణమూర్తి. 'శారదా, తొందరగా ఆ పట్టుచీర కట్టుకొని నగలు పెట్టుకురా. పాపా మీరుకూడా బట్టలు మార్చు కోండి' ఆనందంలో గబగబా మాట్లేడుస్తున్నాడు.

బట్టలు మార్చుకుని, నగలు పెట్టుకొని లక్ష్మి దేవిలా కళకళలాడుతూ వచ్చిన భార్యా పిల్లలను తృప్తిగా గుండెలకు హత్తుకున్నాడు కృష్ణమూర్తి.

●


**Excel Photography**

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

**MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY**

**CALL NOW (908)7555123**

**WHY ?**

1 FOR BETTER AND WIDER CHOICE
2 YOU SAVE TIME, MONEY, &ENERGY
3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN
WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES.
ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.





Srinagar
Delhi
Jaipur
Agra
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum

**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

## సాయంకాలం

శ్రీనివాస ఫణికుమార్ డొక్కా (స్మర్నా, జార్జియా)

మాడాబాకి యింకా పిట్టగోడ కట్టలేదు. అక్కడ కూర్చుంటే యూనివర్సిటీకి అవతల, దూరంగా కొండలలోకి దిగిపోతున్న సాయంకాలం సూర్యుణ్ణి స్పష్టంగా చూడవచ్చు. ప్రతీ సాయంత్రం డాబాపైకి వెళ్ళి కూచోందే నాకు తోచదు. సంజవేళ నాలో ఎన్నో ఆలోచనలు - ఒక్కసారిగా ప్రపంచానికి యేదో అయిపోయినట్లు, సూర్యుణ్ణి ఎవరో ఎత్తుకు పోతున్నట్లూ, ఏదో తెలియని సంఘటన జరగబోతున్నట్లూనూ. ఆ సంజలో ఏదో తెలియని ఆందోళన, ఎంతో చక్కని ప్రశాంతత. ఎన్ని విరుద్ధ భావాల సమ్మేళనం! కళ్ళముందు జరుగుతోన్నదంతా నాటకమని తెలుసుకొని, కళ్ళుమూసుకొని, తనలోతానే మరి దేనికోసమో అన్వేషిస్తున్న మౌన తపస్విలా మారిపోతుంది ప్రకృతి. నీళ్ళటాంకుని ఆనుకుని, కాలంతోబాటే కరిగిపోయే ఆ సూర్యుడివైపే చూస్తూవుంటాను. ఉదయంనుంచీ వెలుగుని ప్రసాదించిన తను వెళ్ళిపోతూంటే, ఎవరూ పట్టించుకోకుండా, హాయిగా వీధుల్లోనూ, యిళ్ళలోనూ దీపాలు వెలిగించుకుంటున్నారనే కోపంతో ఆయన వదనం ఎఱ్ఱగా మారిపోతుంది. ఇంక యీ అవకాశవాదులకి తన అవసరంలేదని తెలుసుకున్నాక, కొండలదుప్పటీ మొహంమీద కప్పుకుని ఎంతోసేపు ఏడుస్తాడు. "సముదాయించడానికా?" అన్నట్లు పక్షులన్నీ ఆయన్ని వెతుక్కుంటూ వెడుతూంటాయి. ఎక్కడెక్కడినించో గాలికి కొట్టుకొని వచ్చిన మేఘాలు, కొన్ని పలకరించుకుని విడిపోతాయి. కొన్ని కలిసి కబుర్లు చెప్పుకుంటూవుంటాయి. "ఆ పెద్దమేఘాలన్నీ అలాగే వుండిపోతే ఎంతబాగుండును!" అనుకుంటాన్నేను.

అంతలోనే ఓపెద్ద గాలికెరటం నిర్దాక్షిణ్యంగా ఆ మేఘాల్ని చీల్చేస్తుంది. చిన్న చిన్న ముక్కలుగా చేసి దూరంగా విసిరేస్తుంది. కొత్తచెలిమికోసం చేతులు చాచుకుంటూ వెళ్ళిపోతాయి కొన్ని. పాతనేస్తాలను మరవలేక, కొత్తవాటితో కలవలేక సతమతమౌతాయి కొన్ని. ఏకంగా గాలితోనే నేస్తం కట్టి గాలివాటుగా ఎగిరిపోతాయి యింకొన్ని. వాటికి గమ్యంగురించి చింతలేదు. "చేరుతామా?" అన్న అనుమానము రాదు, "చేరవేమో?" నన్న భయమూలేదు. వాటి కర్తవ్యమల్లా 'స్థితప్రజ్ఞ'ల్లా ప్రయాణించడమే.

ఎక్కడికి పోతాయా మేఘాలు? ఎక్కడికి వెళ్ళిపోతాడా సూర్యుడు? కొంపతీసి చనిపోడు కదా! ఛ. ఛ. అలాజరగదు. అసలు చనిపోవడమనే ప్రక్రియకు ముందు పుట్టుక అనేది వుండాలిగదా! అందుకే నాకు అతడిమీద అంతనమ్మకం. అతనితో "నేనెవరు?" అని అడగాలని ఆశ. జననానికి ముందు, మరణానిక వెనుక, నా ఉనికిని చూపించమని వేడుకోవాలనే కోరిక. ఇక్కడ విడిపోయిన మేఘాలు ఎక్కడైనా కలుసుకున్నాయో? లేదో? ననే ఆదుర్దా. అందుకే ప్రతీ సాయంత్రం మేడమీదకు వస్తాను. ఆ సూర్యుణ్ణి పలకరిస్తాను. అసలు నన్ను గుర్తు పట్టడు.

"నీవెవరో నాకు తెలియదం"టాడు. "నేనెవరో నీకు తెలుసా?" అని ఎదురు ప్రశ్నిస్తాడు. "ఇతను నీకు తెలిసిన నిన్నటి సూర్యుడు కాదం"టూ ఎగిరి పోతాయి పక్షులు. మేఘాలకేసి చేతులూపుతాను. పట్టనట్లుగా పారిపోతాయి. బహూశా అవికూడా నిన్నటి మేఘాలు కావేమో? అయినా కాలంతోబాటూ కదిలిపోయిన మేఘాలనీ, వదలిపోయిన సూర్యుణ్ణీ కలుసుకోవాలనుకుంటున్న నేనెంత వెఱ్ఱి వాణ్ణి! అసలీ చరాచర సృష్టిలో నాప్రాధాన్యత ఎంతనీ? ప్రతిరోజూ సాయంత్రమౌతుంది. కానీ నాప్రశ్నలకి సమాధానం దొరికే ఆ సాయంకాలం ఎప్పుడు వస్తుందో? ఆ పరిచయమున్న సూర్యుణ్ణీ, పలకరించే మేఘాలనీ ఎప్పటికైనా కలుస్తాననే ఆశతో యిప్పటికీ రోజూ సాయంకాలవేళ మేడమీదకి పోతూంటా. ....

---

## అరుదెంచె ఆమని–ఈ విశ్వ వేదిక

డొక్కా రామభద్రరావు (అట్లాంటా, జార్జియా)

అలమావి పూసజ్జ నింపుగా సవరించి
యిలదించె స్వర్గమ్ము నందాల ఆమని
తొలి సంజె వెలుగులకు కెంజాయ తళుకిచ్చి
కదిలించె హృదయమ్ము నాహ్లాదయామిని
సరికొత్త స్వరములను సొంపుగా పలికించి
మధురసము కురిపించె నెలకోయిలమ్మ
గిరుల తల్పమునుండి వింజామరలు తెచ్చి
ముచ్చటగ వీచింది ఓ మలయపవనమ్ము
కిసలయమ్ముల పాన్పు శయనించ నెంచి
వినువీధి పయనించె రామచిలుకల జంట
వాసంత గీతికే వింతశోభను దెచ్చి
వంత జావళి పాడె నేడు విరిరాణి

మావి మూపులపైన మొగలి తోపులపైన
మసలి వచ్చేనేమొ ఈ మంచుకెరటము
వీధి ముంగిళ్ళకు, జాజి పందిళ్ళకు
మేలి ముసుగై వీచె నీ మృదుల పవనము

మంచిగంధము పూచి మనసులాలించగా
మము మరువదెన్నడూ మరువంపురాణి
నేల నాల్చెరగులా నడయాడి నర్తించి
వాల్జడను విదిలించె వనిత వాసంతి
మందార, మాలతీ, మల్లె వికసించె
మరుల తేరును ఎక్కి మదనుడేతెంచె
పరువాల పందిరిలో పైట సవరించె
సొగసు వయ్యారాల వధువు వనకాంత
మెరుపు తోరణ మిపుడు మెరుగుగా కట్టంగ
ప్రకృతంతా విడిది, పసరు పారాణి
విరిసుధలు తలంబ్రాలు, తారలక్షతలు
లోకకళ్యాణము సకల శుభకరము
సర్వాంతరంగాల సంతోష గీతిక
అలరు ఆమని రాక అందాల వేడుక
సరదా(సా)ల మొగసాల "యువ" "భావ" మాలిక
స్వగతించె స్వగతించె నీ విశ్వవేదిక

**F95016803:** Friends invite correspondence from professionals for Telugu PadmashaliGirl, medical doctor, 23 yrs, 5'3", slim, fair, and good looking. Working now as house surgeon in India. Pl.w.r. to Muralidhar Bethi, 72 Oregon Ave. #B, Bronxville, NY 10708, Phone: (914) 961-4318

**F95036901:** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

**F95037001:** Sister invites correspondence for her beautiful, intelligent, dynamic, speech therapist sister, 25yrs/5'5" at present in Bombay, from Telugu Brahmin Graduate Students, professionals, 32 years or less. Please call (716) 461-0768.

**M95015202:** Telugu Velanati rahmin Koundinyasa Gotram, Eectrical Engineer & Masters in Computer Science (USA) 26 yrs, 5'10", seeks fair brahmin girl graduate, USA/Doctor from India. Please write to Dr. SVK Sarma/Ms. Santa, 457 Jennifer Jean Drive, Baton Rouge, LA 70808, (504) 769-8311.

**M95035302:** Telugu Brahmin parents invite correspondence with photograph for their 24 years old son, Doctor doing House Surgeon in India. Tall, Gold Medalist, Please Contact: Chandrasekhar, 11-70, S.V. Nagar, Tirupati 517 502,

Address for Corres: 1 Wood Lake Drive, Piscataway, NJ 09954. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for another three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family**

---

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

---

# TANA ENTREPRENEUR'S DIRECTORY

We request you to fill this survey and send to:

➲ **Ranga N. B. Gorrepati**
11843 Kemper Springs Dr.
Cincinnati, OH 45240

This information will be published as a Directory, and be available as a resource to all prospective entrepreneurs and others in need.

Name:

____________________

Address:

____________________

____________________

____________________

Home Phone:

____________________

Business Phone:

____________________

Name of Business:

____________________

Type of Business:

- ☐ Contract Service
- ☐ Manufacturing
- ☐ Professional Service
- ☐ Retail
- ☐ Distribution
- ☐ Construction
- ☐ Other

Business Description:
(e.g. Software Consultancy Service, Restaurant Franchising, Import/Export )

____________________

____________________

Indicate No. of employees:

☐1 - 9 ☐10 - 49 ☐50 - 99
☐100 - 200 ☐201 - 250 ☐251+

## ANSWERS TO 20 QUESTIONS OF THE MONTH

1. The Raplesia plant weighs 20 lbs.
2. Bromolads are relatives of the pineapple.
3. The petals of periwinkle are used to treat certain forms of cancer.
4. The capaiba tree gives off a sap that is pure diesel oil.
5. In the movie Fern Gully, a logger teams up with a bunch of fairies to save the forest.
6. All the rain forests in the world cover only 7% of the earth's surface.
7. The three layers of the rain forest are forest floor, understory and canopy which is the top floor.
8. The temperatures in tropical rain forests range between 68 - 85°F.
9. A pitcher plant gives off fragrance that attracts insects which then fall into is container-shaped leaves and drown. The insects provide the plant with needed food.
10. The largest rain forest in North America is in Southeast Alaska. It is the Tangase National Forest covering 16 million acres.
11. The minimum rain fall is 75 in. 12. The maximum rain fall is 325in.
13. The majority of rain forest animals are found in the canopy because most of the food is available there.
14. 6 weeks. 15. 60 Weeks.
16. Natural pruning (cutting) action of branches due to wind blowing resulting in clear boarder of neighboring trees.
17. 1500 and 750 species.
18. It is a root that provides starch for people in rain forests.
19. In the developing countries.
20. In Ituri rain forests of Zaire, Africa.



Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ______________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ______________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

______________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________________

______________________________

ADDRESS: ______________________________
No. Street

______________________________
City State/Zip Code

PHONE: ______________________________
Home Office

OCCUPATION: ______________________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:________________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

************************************************

Change in Address:
Name:______________________________
Address:______________________________

City/State/Zip Code______________________

______________________________



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- Education
- Business Issues
- Retirement Planning
- Tax Management
- Estate Planning Design
- Investments

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents